కర్నూలు I నంద్యాల
వార్త
24 మే, 2024 శుక్రవారం పేజీలు 4

# కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ..!

: జిల్లా కలెక్టర్‌జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన



**కర్నూలు, మే 23, ప్రభాతవార్త :** జూన్ 4 వ తేదిన జరగనున్న సాధారణ ఎన్నికలు -2024 కౌంటింగ్ కి సంబంధించి విధులు నిర్వహించే సిబ్బందికి కౌంటింగ్ ప్రక్రియ ఏ విధంగా నిర్వహించాలనే దాని మీద పూర్తి స్థాయిలో శిక్షణ తరగతులలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పేర్కొన్నారు. గురువారం కర్నూలు మండలం దిన్నదే వరపాడు గ్రామంలోని జి ఆర్ సి కన్వెన్షన్ హాల్లో సాధారణ ఎన్నికలు -2024 కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి మే 24వ తేది నిర్వహించనున్న శిక్షణ తరగతులకు సంబంధించిన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ లతో కలిసి జిల్లా కలెక్టర్ డా జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణకు హాజరయ్యే సిబ్బందికి కలెక్టరేట్ నుండి బస్ లు ఏర్పాటు చేస్తున్నామనే విషయాన్ని వారికి తెలియచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. ఈ వి ఎమ్ మెషీన్ కౌంటింగ్ రౌండ్ వారిగా కౌంటింగ్ చేసి టాబులేషన్ ప్రకారం ఏ విధంగా ఎంట్రీ చేయాలో శిక్షణ ఇవ్వాలని అందుకు సంబంధించిన టాబులేషన్ షీట్ లను కూడా ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. అందరికీ కనిపించే విధంగా చుట్టూ పెద్ద పెద్ద స్క్రీన్ లను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. నాలుగు టేబుల్స్ కలిపి ఒక గ్రూప్ గా ఏర్పాటు చేసి సంబంధిత టేబుల్స్ మీద నంబరింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చిన సిబ్బందికి భోజన ఏర్పాట్లను చేయాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## కోడుమూరులో..
# ప్రైవేటు ట్రావెల్స్.. బస్సు బోల్తా..!

- ఇద్దరు చిన్నారులు మృతి - డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం
- సంఘటనా స్థలాన్ని పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ జి.క్రిష్ణకాంత్





**కోడుమూరు సమీపంలో గురువారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో ఆదోనికి చెందిన బిస్మిల్లా ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ప్రతి రోజు ఆదోని నుంచి హైదరాబాద్‌కు రెగ్యూలర్‌గా ట్రావెల్స్ నడుతూ వస్తున్నారు. ఎప్పటిల్లాగే గత రాత్రి హైదరాబాద్ నుంచి ఆదోనికి తిరుగు ప్రయాణంలో ట్రావెల్ బస్సు వస్తూ ప్రమాదానికి గురైంది. ఈ బస్సులో 29 మంది ప్రయాణీకులు మరో గంటన్నర సమయంలో వారి స్వస్థలాలకు చేరాల్సి ఉండగా అంతలోనే వారిని మృత్యువు వెంటాడింది.**

**కోడుమూరు, మే 23, ప్రభాతవార్త :** కోడుమూరుకు మూడు కిలోమీటర్ల దూరంలో మలుపు దగ్గర ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. బస్సులో ప్రయాణిస్తున్నా వారిలో ఇద్దరు చిన్నారులు మైదుకూరుకు చెందిన లక్ష్మీ (13),గోవర్ధిని (8)లు అక్కడిక్కడే మృతి చెందారు. మిగిలిన 27 మందిలో ప్రయాణీకులంతా గాయాలకు గురి కాగ వారందరినీ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరితో పాటు హైదరాబాద్ అమీర్‌పేటకు చెందిన భారతి,నందవరం మండలం ముగితి గ్రామానికి చెందిన గౌస్‌మోదీన్,కోసిగి గ్రామానికి చెందిన బదినిహాల్ మౌనిక,ముదగల్లు పస్పావతి,ఆదోనికి చెందిన రాజులు ఉన్నారు. అమలాపురంకు చెందిన పనిశెట్టి లక్ష్మీ,ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన అన్నం వెంకట్‌రెడ్డి,రవికుమార్‌లు తీవ్ర గాయాలకు గురి కాగ వీరితో పాటు మిగతా వారిని కూడా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెప్పపాటు సమయంలో జరిగిన ఈ ఘోర..

# జకాత్.. అధికారుల మిలాకత్..!?

- అధికంగా జకాత్ వసూలు
- లక్షల్లో జకాత్ బకాయిలు
- వసూళ్లకు అధికారులు వెనుకడుగు.?
- చోటా నేతకు శిరసావహిస్తున్న అధికారులు
- చోటా నేత కనుసన్నల్లోనే సిండికేట్‌గా వేలం పాట..!
- మునిసిపాలిటీ ఆదాయానికి గండీ
- పట్టించుకోని స్థానిక అధికారులు



ఎమ్మిగనూరు క్రైం,ప్రభాతవార్త:

**"అవకాశం ఉన్నచోట అక్రమాలకు పాల్పడటం రాజకీయ నాయకులకు మామూలే..కానీ ఎమ్మిగనూరులో ఓ చోటా నేత మాత్రం అవకావాలను సృష్టించుకొని మరీ అరాచకాలకు తెగబడ్డాడు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబమే అయినా ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే..కానీ 2019 ఎన్నికలు ఆ చోటా స్థితిగతులను మార్చేశాయి. అయిదేళ్ల కిందటి వరకు ఆయన ఏమీ లేని 'కాసు' ఇప్పుడు మాత్రం అపర కోటీశ్వరుడు. ప్రస్తుతం అందరికీ మాత్రం నాకు మూడు కోట్లు అప్పు ఉందని చెప్పుకుంటూ తిరుగుతున్నాడు. అధికారంలోకి రాగానే అక్రమార్జనకు తెరతీశాడు. అన్ని వనరులనూ పూర్తి స్థాయిలో వినియోగించుకొని భారీగా వెనకేసుకున్నారు. ఈ అక్రమాలకు ప్రత్యేకంగా ఒక బృందాన్నే ఏర్పాటు చేసుకున్నాడు ఆ చోటా నేత. రెండు చేతులా దోపిడీ సోమ్ముతో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేశాడు. జకాత్ వసూళ్లు..అవినీతిలో మిగతా నేతలతో పోలిస్తే ఆయన్ను మరో మెట్టు ఎత్తున నిలిపాయి. పారదర్శక పాలన అంటూ..ప్రజల మధ్య, పార్టీ సీనియర్ నాయకుల మధ్య చిచ్చు పెట్టి హత్యల వరకూ తీసుకువెళ్లాడు ఈ చోటా నేత. ఇన్ని దుర్మార్గాలు చోటుచేసుకున్నా..ఆ చోటా నేత మాత్రం చేతికి మట్టి అంటకుండా చూసుకోవడంలో దిట్ట అని చెప్పవచ్చు. ఎందుకంటే ఈ మధ్య కాలంలో ఓ నిరుద్యోగి ఉద్యోగం పేరిట డబ్బులు వసూలు చేశాడని చెప్పడంతో తన చేతికి మట్టి అంటకుండా మునిసిపాలిటీ సిబ్బందిని అడ్డుపెట్టి నాకు ఏలాంటి సంబంధం లేదని చేతులు దులుపుకున్న సంఘటనే ఇందుకు సాక్ష్యంగా చెప్పవచ్చు. ప్రతి సంవత్సరం నిర్వహించే వేలం పాట చోటా నేత కనుసన్నల్లోనే నిర్వహించి తన బినామీ పేర్లపై వేలం దక్కించుకొని అధిక జకాత్ వసూలు చేసుకొని మునిసిపాలిటీ ఆదాయానికి మాత్రం లక్షల్లో బకాయి పెట్టి భారీగా గండి కొడుతున్న చోటా నేతపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం."**



• వివరాలు 2లో

## మైనర్ డ్రైవింగ్ చేస్తే..
# రూ.25 వేలు జరిమాన

- వాహన రిజిస్ట్రేషన్ రద్దు
-జూన్ 1 నుంచి ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ




**కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ నూతన డ్రైవింగ్ లైసెన్స్‌విధానానికి సంబంధించి కొత్త రూల్స్‌ను ప్రకటిస్తు అదేశాలు జారీచేసింది. జూన్ 1 నుంచి ఈ నిబంధనలు అమలులోకి రానున్నాయి. కేవలం ఆర్టీఓ ఆఫీసులోనే కాకుండా ప్రైవేట్ డ్రైవింగ్ స్కూల్స్ నుంచి కూడ లైసెన్స్‌లు పొందే కొత్త నిబంధనను చేర్చారు.ఇకపై ప్రైవేట్ డ్రైవింగ్స్ స్కూల్స్ పెట్టి టెస్టులు నిర్వహించి పాస్ అయిన వారికి నూతన లైసెన్స్‌లు ఇస్తారు. ఈమేరకు ఆ స్కూల్స్ ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. దీనితో పాటు పాతవాహనాలపై కఠినంగా వ్యవహారించాల్సి ఉంటుందన్నారు.**

**నంద్యాల విద్య, మే 23, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న కాలం చెల్లిన 9 లక్షల ప్రభుత్వ వాహనాలు ఇక పూర్తిగా పక్కన పెట్టేలా నూతన రూల్ అమలులోకి తీసుకురానున్నట్లు పేర్కొంది. దీని ద్వారా పెద్ద మొత్తంలో కాలుష్యాన్ని తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఓవర్‌స్పీడ్‌గా వెళ్లె వాహనాలకు రూ.1000 నుంచి రూ.2000 వరకు జరిమాన విధించనున్నారు. ఒకవేళ మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసులకు పట్టుబడితే రూ.25 వేలు జరిమాన వసూలు చేయడంతో పాటు ఆ వెహికల్ రిజిస్ట్రేషన్ కూడ రద్దుచేసేందుకు వెనుకాడేది లేదని ఉత్తర్వులు జారీచేసింది. మైనర్లకు పాతిక సంవత్సరాలు వచ్చేవరకు డ్రైవింగ్ చేయకుండా అంక్షలు విధించాలన్నారు. గతంలో డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే నానా ఇబ్బందులు పడేవారికి ఈనూతన డ్రైవింగ్ లైసెన్స్ పొందే విషయంలో గతంలో వున్న డాక్యుమెంటేషన్ ప్రాసెస్‌ను పూర్తిగా తగ్గించనుంది. పేపర్‌వర్కు ఎక్కువగా లేకుండానే లైసెన్స్ తీసుకునేలా కొత్త రూల్ రానుంది. టూవీలర్, ఫోర్ వీలర్, ఏ వెహికల్ కోసం లైసెన్స్‌కు ధరఖాస్తు చేసుకున్నా దాన్ని బట్టి డాక్యుమెంట్లు సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ఈప్రైవేట్ డ్రైవింగ్‌స్కూల్స్‌కు ఖచ్చితంగా ఒక ఎకర స్థలం ఉండాలి. ఫోర్‌వీలర్ లైసెన్స్‌కోసం శిక్షణ ఇస్తే 2 ఎకరాల స్థలం ఖచ్చితంగా ఉండాలి. ఈడ్రైవింగ్‌స్కూల్స్‌లో శిక్షణకు సంబంధించి అన్నిసౌకర్యాలు ఉండాలి. వాటితో పాటు శిక్షణ ఇచ్చే వ్యక్తికి 5 సంవత్సరాల అనుభవంతో పాటు హైస్కూల్ ఎడ్యుకేషన్ పూర్తిచేసి ఉండాలి. బయోమెట్రిక్‌తోపాటు ప్రస్తుత టెక్నాలజీపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. లైట్ మోటర్ వెహికల్ అయితే 4 వారాల్లో 29గంటల పాటు డ్రైవింగ్ శిక్షణ ఇవ్వాలి. అందులో 21 గంటల పాటు వెహికల్ నడిపే విధంగా మరో 8 గంటల పాటు థియరీ క్లాసులు ఉండాలి. హెవి మోటర్ వెహికల్ అయితే 31 గంటల పాటు ప్రాక్టికల్ శిక్షణతో పాటు 8 గంటలు థియరీ క్లాసులు నేర్పించాలి. ఈప్రభుత్వ నిబంధనలు అమలుచేస్తేనే ప్రైవేట్ డ్రైవింగ్ స్కూల్స్‌కు అనుమతి ఉంటుందని ఆ నిబంధనలో పేర్కొన్నారు.

# కౌంటింగుపైనే అందరి దృష్టి..!

: ముగిసింది 10 రోజుల క్రితం.. లెక్కింపుకు మిగిలింది 10 రోజులే..!
: బయటకు మేకపోతు గంభీరం లోన.. టెక్షన్.. టెక్షన్..!



**నంద్యాల, మే 23,ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికలు ముగిసి నాయకులు అదృష్టం ఈవీయంలో భద్రంగా దాగింది. పోలింగు ముగిసి 10 రోజులుకాగా కౌంటింగుకు కూడా మిగిలింది 10 రోజులే ఈ పది రోజుల్లోనే నాయకుల భవితవ్యం తేలనుంది. అందుకే అందరి దృష్టి కౌంటింగుపైనా ఉంది. రాష్ట్రంలో 175 నియోజక వర్గాల్లో పోలింగు ముగిసి స్ట్రాంగు రూమ్‌లోకి ఈవీయంలు వెల్లాయి అక్కడ నిత్యం నిఘా నేత్రంతో మూడంచల భద్రత నడుమ ఈవీయంలు భద్రముగా ఉన్నాయి. అయితే జూన్ 4వ తేదిన కౌంటింగుకు అదికారు అన్ని ఏర్పాట్లు చేశారు. నంద్యాల జిల్లా మొత్తం 7 నియోజక వర్గాలకు గాను పాణ్యం పోలింగుకు కర్నూలు పరిదిలోకి వెళ్లింది.మిగతా అరు నియోజక వర్గాల ఈవీయంలను శాంతిరామ్ ఇంజనీరింగు, మెడికల్, ఫార్మసీ కాలేజిలో భద్రపరచారు. ఈ స్ట్రాంగు రూముల వద్ద చీమ చిటుమన్నా సరే ఇట్టే పసిగట్టేలా చర్యలుఎన్నికల అదికారి కె.శ్రీనివా సులు తీసుకున్నారు. అన్ని కౌంటింగు కేంద్రాల్లో సిసి కెమెరాల సహా కేంద్ర బలగాలు స్థానిక పోలీసులతో హైసెక్యూర్టి కొనసాగుతుంది ఈవీయంలు భద్రపరచిన స్ట్రాంగు రూమ్‌ల లోపల,బయట సిసి కెమెరాలు అమర్చి ప్రత్యేక నిఘా కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు నేతృత్వంలో ఉంచారు. స్ట్రాంగు రూములోకి వెల్లేందుకు ఒకే ఎంట్రీ ఎగ్గిజట్ ఉండేలా ఏర్పాట్లు చేయడముతో స్ట్రాంగు రూంకు డబుల్ లాక స్టిస్టమ్ పెట్టారు. అంతేకాదు కౌంటింగుకు సంబందించి నంద్యాల జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కేంద్రాల బలగాలతో రిహార్స్ యస్‌పి అద్వర్యంలో కేంద్రా బలగాలు చేస్తున్నారు. పోలింగు ముగిసిన పిదప ఓట్ల ఎక్కింపులో ప్రతీ అంశాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. ఎన్నికల సంఘం నిబందన మేరకు ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభము అవుతుంది. కానీ దాని కోసం ముందునుంచే కసరత్తు జరుగుతుంది. లెక్కింపం చునకు 4గంటలకు ముందు అదికారులు తమపనుల్లో నిమగ్నముఅవుతారు. సిబ్బంది తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు ఉదయం 4గంటలకు వెల్లాలి. 5గంటలకు వారికి కేటాయించిన టేబుల్స్ చూపిస్తారు. సంబందిత నియోజక వర్గాల రిటర్నింగ్ అదికారి సిబ్బందితో ప్రమాణము కూడా చేయిస్తారు లెక్కింపులో గోప్యత పాటిస్తామని వారు చెబుతారు. 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుంది. 8.30కి వరకు ఇది కంటిన్యూ అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువ ఉండి సమయం పడితే లెక్కంపు కొనసాగిస్తునే ఈవీయంల ఓట్ల లెక్కింపు కూడా చేస్తారు.ఒక నిమిషానికి 3 పోస్టల బ్యాలెట్‌లు లెక్కిస్తారని అంచనాఉంది. రౌండ్లను ఎలా నిర్ణయిస్తారంటే నియోజక వర్గాల్లో పోలింగు కేంద్రాలను వాటి పరిదిలో పోలైన ఓట్ల ప్రాతిపదికన ఎన్ని రౌండ్లు కావాలో నిర్ణయం తీసుకుంటారు. ఒక్కొక్క రౌండుకు 30నిమిషాల సమయం పడుతుందని ఎన్నికల రిటర్నింగ్ అదికారులు అంటున్నారు. 14నుండి 15 టేబుల్స్ లెక్కింపులో లెక్కింపు చేస్తారు.ఒక్కొక్క సారి మొత ంత టేబుల్స్‌పై ఉన్న ఈవీయంల లెక్కింపు పూర్తియిత వరకు ఒక రౌండు పూర్తియినట్లుగా నిర్ధారిస్తారు. ఓటింగ్ పట్ల విశ్వాసాన్ని మెరుగు పరచడానికి 2013ఓ ఓటరు వేరిఫైడ్ అడిట ట్రైల్ సిస్టమ్ ఈవీయంలకు జోడించారు. వివిపిఎటి స్టిస్టమ్ అభ్యర్ది పేరు ఎన్నికల చిహ్నాన్ని కలిగి ఉన్న ప్రింటెడ్ పేపరు స్లిప్‌ను రూపొందిస్తుంది. ఈవీయంల లెక్కింపు పూర్తియిన అనంతరము వివి ప్యాట్‌ల స్లిపుల లెక్కిస్తారు. నియోజక వర్గాంలోని పోలింగు కేంద్రాల నెంబరును చీటిలపై రాసి లాటరీ తీస్తారు. ఏయేవివి ప్యాట్‌స్లిపులు లెక్కించాలో లాటమరీ ద్వారా నిర్ణయం తీసుకుంటారు. ఈవీయలం లెక్కింపుల్లో వచ్చిన ఓట్లు వివిపిఎటిల స్లిపుల ఓట్లను చూస్తారు. ఏదైనా వ్యత్యాసం ఉంటేమళ్లీ స్లిపులను రెండవ మారు లెక్కపెడతారు ఇలా మూడు సార్లు చేస్తారు.అప్పటికి తేడా వస్తే స్లిపులలోని లెక్కనే పరిగణలోకి వెళ్తుంది.అయితే అక్కడ గమనిచాల్సి నంది ఏమంటే ఈవీయంల లెక్కింపుతో అనదికారికంగా ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయే అర్ధము అవుతుంది.కాని వవిప్యాట్ స్లిపుల లెక్కింపు పూర్తియ్యే దాకా అదికారికముగా ప్రకటించడము అనేది ఉండదు. ఎన్నికలల్లో ఒక రౌండు పలితాలు ఈసి అదికారికంగా ప్రకటించాలంటే 30నుంచి 45 నిమిషాల సమయంల పడుతుంది.రౌండుపూర్తి అయిన తర్వాత అన్ని పార్టిలు స్వతంత్ర అభ్యర్ధుల కౌంటింగు ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలి.మైక్రో అబ్జార్వర్ కేంద్ర ఎన్నికల పరిశీలకులు సంతకాలు చేయాలి.అ తర్వాత ఏవైనా ఈవీయంలలోని ఓట్లను ఎఇన్నకల పరిశీలకుడు పలితాల రాకార్డులతో పరిశీలిస్తారు.ఈవీయంలో వచ్చిన ఓట్లు వివి ప్యాట్‌లో వచ్చిన సరిపోవాలి అతర్వాత ఏజెంట్లుఎవరిక అభ్యంతరము లేదని చెప్పిన తర్వాత అర్వో రౌండు పలితాలు అదికారికమగూ ప్రకటిస్తారు. ఒట్ల లెక్కింపులో ఒక్కొక్క ఈవీయంల్లో 1000నుంచి 1200 ఓట్లు ఉంటాయి రౌండుకి 14టేబుల్స్ మీద అంటే 14000 నుండి 15000 ఓట్లు తెలుస్తాయి లక్ష ఒటర్లు ఉంటే 8నుంచి 10రౌండ్లకుపలితాలు వస్తాయి, రెండు లక్షలుంటే 16నుండి 20రౌండ్లల్లో పలితాలు వెలువడతాయిఓట్ల లెక్కింపుకు అయా నియోజక వర్గాలలోని అర్వోనే పూర్తి బాధ్యత వహించాలి.ఇలా కౌంటింగు ప్రక్రియను పూర్తి చేస్తారని అయా అర్వోలు చెప్పారు.

# అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి రథోత్సవం



**మిడుతూరు, మే23, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులో తిరుణాల సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్న కేశవస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం సాయంత్రం దేవాలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి పల్లకిలో కూర్చోబెట్టి దేవాలయం చుట్టూ ప్రదక్షణ చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను రథోత్సవంపై ఆసీనులు కావించారు. ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు, బలిహారం వచ్చాక హారతి చేశారు. హారతిని భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్లకు అద్దుకున్నారు. అనంతరం భక్తులు రథాన్ని లాగగా ముందుకు కదిలింది. గ్రామ పురవీధుల్లో ఊరేగిన రథోత్సవం బస్టాండు వరకు చేరుకుని తిరిగి యధా స్థానానికి చేరుకుంది. వేలాది మంది భక్తులు తరలిరాగా శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ముష్టపల్లి గ్రామంలో చుక్కల దుప్పిపై కుక్కల దాడి

: ప్రాణాలతో బయటపడిన చుక్కల దుప్పి
: వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం



**ఆత్మకూరు మే23,ప్రభాతవార్త:** అటవీకి సమీపంలోని గ్రామీణ ప్రాంతాలలో వన్యప్రానులు ఏకంగా ఇళ్లలోకి వస్తున్నాయి. ప్రాణాలను రక్షించుకునేందుకు ఏకంగా చుక్కల దుప్పి ఒక ఇంటి ఆవరణంలో ఉన్న గదిలో ప్రాణంతో కొట్టుమిటాడుతున్న చుక్కల దుప్పిని చూసి గ్రామస్తులు ఒక్కసారిగా ఆచార్యంకు గురైయ్యారు. గురువారం మండల పరిధిలోని ముష్టపల్లె గ్రామ సమీపంలో చుక్కల దుప్పిపై కుక్కల దాడి జరగడంతో కుక్కల నుంచి ప్రాణాలను రక్షించుకునేందుకు చుక్కల దుప్పి ఓ ఇంటి ఆవరణంలో రక్తంతో ప్రాణాలతో అలాగే ఉండిపోయింది. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది అక్కడికి చేరుకోని ఆ చుక్కల దుప్పిని వన్యప్రాణి జంతువుల ఆరోగ్య కేంద్రానికి తరలించి చుక్కల దుప్పిని మెరుగైన వైద్య చికిత్సలు అందించి అటవీలోకి వదిలిపెట్టిన్నట్లు సమాచారం.

# ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందిగా చేస్తున్నాం

-జిల్లా కలెక్టరు/ జిల్లా ఎన్నికల అధికారి డా.కె శ్రీనివాసులు



**నంద్యాల, మే 23, ప్రభాతవార్త ప్రతినిధిః** సాధారణ ఎన్నికలు 2024లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందిగా సిద్ధం చేస్తున్నామని కలెక్టరు/ జిల్లా ఎన్నికల అధికారి డా.కె శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఆయన ఛాంబర్‌లో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై మీడియా వాయిస్ ద్వారా వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి డా.కె శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధల ప్రకారం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్‌ను ఆర్జియం, శాంతిరాం ఫార్మసీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంల్లోని ఈవిఎలంలకు మూడంచల భద్రత కల్పించమన్నారు. స్ట్రాంగ్ రూంల్లో భద్రపరచిన ఈవిఎంలను వెబ్‌కాస్టింగ్ ద్వారా కనెక్ట్ చేయబడిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి ప్రతిరోజు పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టరు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల్లో బ్యారీ కేడింగ్ ఐరన్ మెస్ ఏర్పాటు తదితర పనులు జరుగుతున్నాయన్నారు. పోటీచేస్తున్న అభ్యర్థులు/ ఎలక్షన్ ఏజెంట్ పాసుల జారీ నిమిత్తం ఈనెల 27లోపల వివరాలు ఇవ్వాలని సంబంధిత రాజకీయ పార్టీలకు తెలిపామన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంల వద్ద సిఏపిఎఫ్, ఎస్ఏపీ, సివిల్ బలగాలు ఏర్పాటు చేశామని అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో స్ట్రాంగ్ రూంల వద్ద సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ మరియు కౌంటింగ్ కోసం అడిషనల్ ఏఆర్‌ఓలు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్‌లు, మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని కౌంటింగ్ అధికారులకు మొదటి ర్యాడమైజేషన్ పూర్తిచేసి మూడు రోజుల్లో శిక్షణ తరగతులు కూడ నిర్వహిస్తామన్నారు. జూన్ 1 నుంచి 10వ తేది వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని నలుగురికి మించి వ్యక్తులు ఏవరు గుమికూడ ఉండరాదని కలెక్టరు స్పష్టం చేశారు. ఎలాంటి ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని కలెక్టరు తెలిపారు. బాణసంచా సామాగ్రి విక్రయాలు కూడ నిషేధించామని కలెక్టరు వెల్లడించారు.

# జకాత్.. అధికారుల మిలాకత్..!?

(మొదటి పేజీ తరువాయి ) :

**– చోటా నేత కనుసన్నల్లోనే సిండికేట్‌గా వేలం పాట..!**

ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల అధిపతులు ఉన్నా వారెవరికీ పూర్తి స్థాయి పనులు అప్పగించకుండా ఓ అధికారి అన్నీ తానై హవా కొనసాగిస్తున్నారనే గుసుగుసలు వినిపిస్తున్నాయి. విభాగాధిపతిగా పేరుకు మాత్రమే అధికారులు ఉన్నారని, పెత్తనం మొత్తం ఆ అధికారే నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. అధికార పార్టీకి చెందిన చోటా నాయకుడుతో చేతులు కలిపి అంతా మాఇష్టం..ఆడిగేవారెవ్వరూ..? అన్నట్లు పురపాలన సాగిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎందుకంటే ఎమ్మిగనూరు పురపాలక సంఘంలోని మార్కెట్ల యందు 2023-24 సంవత్సరానికి రుసుము వసూలు చేసుకునేందుకు గాను నిర్వహించిన గుట్టుచప్పుడు వేలం పాటే ఇందుకు సాక్ష్యంగా చెప్పవచ్చు అంటున్నారు ప్రజలు. అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులను బీనామీలుగా పెట్టి పెత్తనం మొత్తం చోటా నేత దక్కించుకొని వసూలు చేసుకునేందుకు అధికారులతో చేతులు కలిపి గుట్టుచప్పుడుగా వేలం పాట నిర్వహించినట్లు సమాచారం. ఇలా ప్రతి సంవత్సరం ఈ చోటా కనుసన్నల్లోనే సిండికేట్‌గా వేలం పాట నిర్వహించడం ఏమిటి..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అన్నం పెట్టే మునిసిపాలిటీకే ప్రాధాన అధికారులు సున్నమెసి ద్రోహం చేయడంపై మునిసిపల్ సిబ్బందే విస్మయాన్ని వ్యక్తపరుస్తూ ఆగ్రహిస్తున్నారు. గతంలో వేలం పాట పాడి మునిసిపాలిటీ ఆదాయానికి భారీగా గండికోడుతున్న తీరుపై పలు పత్రికల్లో, కౌన్సిల్ సమావేశంలో బట్టబయలు చేయడంతో చోటా నేత కొది ్ద కొద్దిగా చెల్లించి.. ఇంకా లక్షల్లో బకాయి ఉంచినట్లు సమాచారం. అయితే జకాత్ బకాయి లక్షల్లో ఉన్నప్పటికి వాటిని వసూళ్ల చేసేందుకు అధికారులు వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**– అధికంగా జకాత్ వసూలు..!**

ఎమ్మిగనూరు పురపాలక సంఘానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న పశువుల సంతలో గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నప్పటికీ అధికారులు, పాలకవర్గ సభ్యులు ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఆదివారం జరిగే పశువుల సంత ద్వారా ఏటా పురపాలికకు సుమారు కోటి ఆదాయం సమకూరుతున్నట్లు సమాచారం. పశువు అమ్మిన వారి నుంచి, కొనుగోలు చేసిన వారి వద్ద నుంచి వేలం నిబంధనలు ప్రకారం వసూలు చేయాలని నిబంధన ఉంది. అయితే వేలంలో సంత నిర్వహణ దక్కించుకున్న గుత్తేదారులు మాత్రం రెండింతలకు పైగా వసూలు చేసే డబ్బుల వివారాలు లేని రశీదులు ఇస్తున్నారని, రశీదులో ఒక రేటు ఉంటే..గుత్తే దారులు అధికంగా వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఆదివారం జరిగే పశువుల సంత నడుస్తుండడంతో గుత్తేదారులు జేబులు నింపుకునే పైనే దృష్టి పెడుతున్నారే తప్ప ప్రభుత్వ ఆదాయం పెంచడం లేదనే విమర్శలు ఉన్నాయి.

**– జకాత్..అధికారుల మిలాకత్..?**

ఎమ్మిగనూరు మునిసిపాలిటీ పరిధిలో పశువుల సంతలకు సంబంధించి అధికారులు బహిరంగ వేలం నిర్వహిస్తారు. అందులో ఏవరు ఎక్కువ పాడితే వారు వేలాలను దక్కించుకోవడం జరుగుతుంది. అలా దక్కించుకున్న గుత్తే దారులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వినియోగదారుల నుండి జకాతి వసూలు చేయాలి. కానీ గత కొన్ని నెలలుగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రతి ఆదివారం జరిగే సంతలో క్రయ, విక్రయాల కోసం తీసుకువచ్చిన గొర్రెలు, మేకలు, కోళ్ల వంటి వాటిపై గుత్తే దారులు రాబందుల్లా..అక్రమంగా వ్యాపారస్థుల నుండి విచ్చలవిడిగా అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, సంత ప్రదేశాల్లో కనీసం మూగజీవాలకు మౌళిక వసతులు కూడ ఏర్పాటు చేయకుండా జకాతి మాత్రం పక్కగా వసూలు చేస్తున్నారని వ్యాపరస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గుత్తే దారులు సంతలో ఏ మూగజీవానికి ఎంత వసూలు చేయాలని అన్నటువంటి వివరాలు గెజిట్‌లో రాసి ఉంటుంది. కానీ కాంట్రాక్టర్లు పూర్తిగా దానికి విరుద్ధంగా భారీ మొత్తంలో వసూలు చేస్తున్నట్లు సమాచారం. జకాతి రశీదులో ఒక ధర ఉంటే రహదారి పేరుతో అదనంగా వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం వారపు సంతలో దోపిడి పై ఇప్పటి వరకు కన్నెత్తి చూడటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. సంతలో దోపిడిపై ఇప్పటి వరకు అధికారులు నోరు మెదపడం లేదంటే గుత్తే దారులతో అధికారులు మిలాకత్ అయ్యారా..? అని పశువుల సంతలో రైతులు చర్చించుకుంటున్నారు. సంతలో శౌచాలయాలు, తాగునీటి వసతి కల్పించక పోవడం పట్ల అధికారుల తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆదాయంపై దృష్టి సారించిన అధికారులు సంతలో సౌకర్యాల కల్పనకు విస్మరిస్తున్నారని రైతులు వాపోతున్నారు.

**– నోటీసులు జారీ చేస్తాం..గంగిరెడ్డి (మునిసిపల్ కమిషనర్)**

ఎమ్మిగనూరు పట్టణంలోని పశువుల సంతలో నిబంధనల ప్రకారమే వసూలు చేయాలి. అందుకు విరుద్ధంగా చేసినట్లయితే గుత్తే దారులకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటాం. అవసరమైతే టెండర్‌ను రద్దు చేస్తాం. లక్షల్లో జకాత్ బకాయి ఉన్నది వాస్తమే..బకాయి ఉన్న వాటిపై కోర్టు నందు చార్జ్‌షీట్ ఫైల్ చేయడం జరుగుతుంది. ఎవరిని వదిలే ప్రసక్తే లేదు..మునిసిపాలిటీ నిబంధనల ప్రకారం బకాయి వసూలు ముక్కుపిండి వసూలు చేయడం జరుగుతుంది. ఎదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తాం.

# కోడుమూరులో.. ప్రైవేటు ట్రావెల్స్.. బస్సు బొల్తా..!

(మొదటి పేజీ తరువాయి ) :

రోడ్డు ప్రమాద సంఘటనతో ఆ మార్గం అంతా వాహనాలు గంట సేపు ఎక్కడివక్కడే నిల్చి పోయ్యాయి. ప్రమాద సంఘటనను చూసేందుకు కోడుమూరు,ప్యాలకుర్తి గ్రామ ప్రజలు భారీగా చూసేందుకు తరలివచ్చారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న వెంటనే కోడుమూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి ప్రమాదానికి గురైన క్షతగాత్రులను 108 వాహనాలల్లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రలను తరలించేందుకు కోడుమూరు పరిధిలో ఉన్న 6 అంబులెన్సు వాహనాలు హుటా హుటిన ఇక్కడకు వచ్చి సేవలను అందించారు. బస్సు డ్రైవర్ అతి వేగంగా నడపడంతోనే ఈ ప్రమాదం జరిగిందని, ప్రమాదం అనంతరం డ్రైవర్ పరారయ్యారని కోడుమూరు పోలీసులు తెలిపారు.

**ప్రమాద సంఘటనను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ :** కోడుమూరు పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సంఘటనా విషయంను తెలుసుకున్న వెంటనే జిల్లా ఎస్పీ జి.క్రిష్ణకాంత్,కర్నూలు డిఎస్పీ విజయశేఖర్‌లు హుటా హుటిన కోడుమూరుకు చేరుకొని బస్సు ప్రమాద సంఘటనలను పర్యవేక్షించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమ్మత్తమై కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

# బసలదొడ్డిలో పూజారుల మద్య వార్..

**– రాగప్ప స్వామికి మద్దతు ఇవ్వాలని గ్రామస్తుల సమావేశం**

**పెద్దకడుబూరు,మే 23,ప్రభాతవార్త**

మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో వెలసిన పైరయ్య ఆంజనేయస్వామి దేవాలయంలో పూజారుల మద్య వార్ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై గురువారం గ్రామపెద్దలు, గ్రామస్తులు సమావేశమై చర్చించారు. గ్రామంలో పైరయ్య స్వామి దేవాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి చెందిన బోయ సామాజిక వర్గానికి చెందిన రామకృష్ణ స్వామి దేవాలయంలో పనిచేస్తున్నారు. అలాగే దేవాలయంలో జరిగే పెళ్ళిళ్లకు ఆదోనికి చెందిన బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన రాగప్ప స్వామిని పిలిపించుకుని పెళ్లిళ్లు జరుపుకుంటున్నారు. అయితే తనను కాకుండ ఇతర గ్రామాల నుండి రాగప్ప స్వామిని ఎందుకు తెచ్చుకుంటారని తానే అన్ని కార్యక్రమాలు జరిపే విధంగా అనుమతులు ఇవ్వాలని రామకృష్ణ స్వామి కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నాడని ఈ విషయం తెలుసుకున్న రాగప్పస్వామి ఇక మీ ఊరికి నేను రాను అంటూ గ్రామస్తులకు చెప్పడంతో గ్రామస్తులు ఎన్నో తరాలుగా మీ చేతుల మీద పెళ్లిళ్లు,శుభకార్యాలు జరిపించారని ఇప్పుడు మీరు రాకపోతే ఎలా అని గ్రామ పెద్దలంతా ఏకమై రాగప్ప స్వామికి మద్దతు తెలపడం జరిగిందని గ్రామపెద్దలు విలేకర్లకు తెలిపారు. రామకృష్ణ స్వామి దేవాలయంలో పూజలు చేస్తే తమకు అభ్యంతరం లేదని పెళ్లిళ్లు కూడా చేస్తామంటే గ్రామస్తులు ఒప్పుకోరని తమ మద్దతు రాగప్ప స్వామికి ఉంటుందని ఈ విషయంలో రామకృష్ణ స్వామి అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. చిన్నగా మొదలైన పూజారుల సమస్య భవిష్యత్తులో పెద్దగా మారే అవకాశం ఉన్నందున దేవాదాయ శాఖకు సంబంధించిన అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పాలిటెక్నిక్ ప్రవేశాల్లో ప్రక్రియ మొదలు...

**-ప్రాసెసింగ్ ఫీజు నేటి నుండి ఆన్‌లైన్‌లో -పాలిసెట్ జిల్లా కన్వీనరు**

**నంద్యాల విద్య, మే 23, ప్రభాతవార్త:** రాష్ట్రవా ్యప్తంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన ప్రక్రియ మొదలయిందని నేటి నుంచి ప్రవేశాలకు సంబంధించిన ప్రాసెసింగ్ ఫీజులు ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చని జిల్లా పాలిసెట్ కనీ ్వనర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్ గురువారం తెలిపారు. ఈఫీజును ఓసి, బిసి అభ్యర్థులు రూ.700లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.250లు చెల్లించాల్సి ఉంటుంది. తదుపరి విద్యార్థులకు వచ్చిన ర్యాంకు ప్రకారం ఈనెల 27వ తేది నుంచి జూన్ 3వ తేది వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. 27న 1వ ర్యాంకు నుంచి 12 వేల ర్యాంకు వరకు, 28న 12,001 ర్యాంకు నుండి 27 వేల ర్యాంకు వరకు, 29న 27,001 ర్యాంకు నుంచి 43 వేల ర్యాంకు వరకు 30వ తేది 43,001 ర్యాంకు నుంచి 59 వేల ర్యాంకు వరకు, 31వ తేదిన 59,001 ర్యాంకు నుండి 75 వేల ర్యాంకు వరకు జూన్ 1న 75,001 ర్యాంకు నుంచి 92 వేల ర్యాంకు వరకు, జూన్ 2న 92,001 ర్యాంకు నుంచి 1,08,000 ర్యాంకు వరకు, జూన్ 3న 1,08,001 ర్యాంకు చివరి ర్యాంకు వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుందన్నారు. మే 31వ తేది నుంచి జూన్ 5వ తేది వరకు ఆన్‌లైన్‌లో వెబ్ అప్సన్ నమోదు చేసుకోవాలని అనంతరం ఆన్‌లైన్‌లో వెబ్ అప్సన్ మార్పుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జూన్ 7న విద్యార్థులకు సీట్లు కేటాయింపు చేస్తారని జూన్ 10 నుంచి పాలిటెక్నిక్ కళాశాలల్లో తరగతులు మొదలవుతాయని కో-ఆర్డినేటర్ తెలిపారు. ధృవపత్రాల పరిశీలన కోసం విద్యార్థులు తనకు దగ్గరలోని సహాయ కేంద్రానికి ఇచ్చిన తేదిల మేరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హాజరుకావచ్చని పేర్కొన్నారు. మరింత సమాచారం కావాలంటే ఈ ఫోన్ నంబర్లు 9912377723, 9603970847 ఫోన్లను సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మీడియా కో-ఆర్డినేటర్ గొట్టిముక్కల సురేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం అవసరం

**నంద్యాల విద్య, మే 23, ప్రభాతవార్త:** విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం అందించేది సరస్వతీ విద్యాపీఠాలేనని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి.రామకృష్ణా ్ణరెడ్డి, మహానంది ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం శ్రీరామకృష్ణ పిజి కళాశాల యందు విద్యాభారతీ, ఆచార్య ప్రశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 174 సరస్వతీ విద్యాపీఠశాల నుంచి ఆచార్యమాతాజీలు శిక్షణలో పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులకు, బంధువులకు పలకరించే స్థితిలో విద్యార్థులు లేరని పాఠశాల ద్వారా విద్యార్థుల్లో హిందూ ధరా ్మని ్న, భారతీయ సంస్కృతిని వ్యాపించేందుకు విద్యాభారతీ ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు. మహానందిలో చెంచులు వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం విద్యాభారతీ అధ్వర్యంలో ఒక పాఠశాల ఏర్పాటు చేయాలని వారు కోరారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంలో విద్యాభారతీ శ్రీ సరస్వతీ శిశు మందిరాల ద్వారా దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో విద్యాభారతీ కార్యవర్గ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పేదలపాలిట ఆశాజ్యోతి వైయస్ రాజారెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహన

**కర్నూలు విద్య, మే 23, ప్రభాతవార్త:** బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి వైయస్ రాజారెడ్డి ఎంతో కృషిచేశారని వైయస్ రాజారెడ్డి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ ఎన్ బైజుబాబు కొనియాడారు. గురువారం ఐటిసి ఎదురుగా ఉన్న స్వామినగర్‌లో వైయస్ రాజారెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో రాజారెడ్డి 26వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. జిల్లాలోని సర్వజన వైద్యశాలలో మానసిక రోగులకు, కుష్టువ్యాధి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వైయస్ రాజారెడ్డి కడప జిల్లా ముద్దు బిడ్డ అని ఎంతో మంది నాయకులకు రాజకీయ బిక్ష పెట్టారని కొనియాడారు. ఈకార్యక్రమంలో కిశోర్, వెంకటేష్, ముస్తాక్, రవిగౌడ్, సూరి, హరున్, రవిరెడ్డి, వీరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయబద్ధంగా మల్లమ్మ జయంతి

**శ్రీశైలంప్రాజెక్టు,మే23,ప్రభాతవార్త**

శ్రీశైల మల్లికార్జునస్వామివారి పరమ భక్తులతో ఒకరైన మల్లమ్మ వారి జయంతోత్సవం వైశాఖపౌర్ణమిని పురస్కరించుకొని గోశాల సమీపంలో గల హేమారెడ్డి మల్లమ్మ(మల్లమ్మ కన్నీరు) మందిరంలో గురువారంనాడు స ంప్రదాయబద్ధంగా జయంతిని నిర్వహించడం జరిగింది.ఈ జయంతి పూజ కార్యక్రమంలో శ్రీశైలందేవస్థానం ఏఈఓ హరిదాసు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లమ్మవారికి పంచామృత అభిషేకం,జలాభిషేకం,తదితర విశేషపూజలు జరిపించబడ్డాయి.ఈ విశేష కార్యక్రమంలో భాగంగా ముందుగా జయంతోత్సవ సంకల్పం పఠించబడింది.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం స్తోత్ర పారాయణలతో మల్లమ్మవారికి అభిషేకం,అర్చన జరిపించబడ్డాయి.చివరగా మల్లమ్మను స్తూతిస్తూ పలు భక్తిగీతాలు ఆలాపించబడ్డాయి.మల్లమ్మకు బాల్యం నుండే మల్లికార్జునస్వామివారిపై భక్తి అలవడింది.ఈ కార్యక్రమంలో అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**కొత్తపల్లి,మే23,ప్రభాతవార్త :** గ్రామాలలో ఎవరైన ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆత్మకూర్ రూరల్ సి.ఐ నాగభూషణ్ అన్నారు.ఆయన గురువారం కొత్తపల్లి పోలిస్ స్టేషన్ నందు కొత్తపల్లి ఎస్ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పలితాల కౌంటింగ్‌కు అసన్నమవుతున్న వేళ అన్ని రాజకీయ పార్టీ ముఖ్యనాయకులు గ్రామాలలో ఎన్నికల నియామావళిని దృష్టి లో ఉంచుకొని ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు అనుసరించాలని, అల్లర్లకు,ఘర్షణలకు,గోడవలకు పోకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. ఎన్నికల పలితాల రోజున ఎటువంటి బాణాసంచ,టపాసులు కాల్చడం నిషేదించడంఅయినది అన్నారు. 30 పోలిస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఎవరైన అల్లర్లకు,ఘర్షణలకు,గోడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎవరుకూడ నలుగురుకి మించి ఉండకూడదన్నారు.అన్ని రాజకీయపార్టీ నాయకులు శాంతి భద్రతలకు విఘతం కలిడించే ఎటువంటి చర్యలకు పాల్పడిన వారిపై రౌడిషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది, అన్ని రాజకీయపార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా నరసింహ జయంతి

**బనగానపల్లె,మే23,ప్రభాతవార్త:** బనగానపల్లె నగర శివారులో గల శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవస్థానం నందు నరసింహ జయంతి వైభవంగా జరిగింది. ఉదయం నుంచి తులసిదళాలతో అర్చనలు, అభిషేకాలు మరియు ప్రత్యేక పూజలు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, క్షేత్ర వ్యవస్థాపకులు, నిర్మాన కర్త, ధర్మకర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహామూర్తి ఆధ్వర్యంలో జరిగాయి. భక్తులు ఉదయం నుంచి స్వామివారి దర్శనం కోసం వచ్చి దర్శనం చేసుకుని వెళ్లారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వాళ్ల ఆలయం మునుపటికి ఇప్పటికి చాలా బాగా అభివృద్ధి అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ప్రత్యూష, ప్రసాదు, శేఖర్, వెంకటేశ్వర్లు తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలి

**కర్నూలు విద్య, మే 23, ప్రభాతవార్త:** 2024 మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల విధుల్లో అనారోగ్య కారణాల వల్ల విధులకు హాజరుకానటువంటి ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం అన్యాయమని దీనిని జిల్లా ఫ్యాప్టో తీవ్రంగా ఖండిస్తుందని వెంటనే వారిని మానతా ధృక్పదంతో సస్పెన్షన్ ఉత్తర్వులను ఎత్తి వేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కె సామ్యూల్‌ను జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎస్ గోకారి, సెక్రెటరీ జి తిమ్మప్ప, సభ్యసంఘాల నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉపాధ్యాయులు తమ ఎన్నికల విధులకు హాజరయి ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేశారని కొద్ది మంది మాత్రమే వారి అనారోగ్య కారణాల వల్ల అకస్మాత్తుగా సర్జరీలు చేయించుకోవడం ద్వారా విధులకు హాజరుకాలేకపోయారని ఆ నేపంతో వారిని విధుల నుంచి తొలగించడం అనా ్యయమని వారిని వెంటనే మానవ ధృక్పదంతో విధుల్లో చేర్చుకోవాలని కోరారు. పదవతరగతి ఇంటర్మీడియట్ పరీక్ష విధుల్లో పాల్గొంటున్నటువంటి ఉపాధ్యాయులకు సంపాదిక సెలవు మంజూరు చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్టీయు నుండి టికె జనార్ధన్, యూటిఎఫ్ నుండి యుఆర్ ఏ రవికుమార్, నవీన్ పాటిల్, కాంతారావు, జయరాజు, ఏపీటిఎఫ్ 257 నుండి తిక్కస్వామి, ప్రతాప్, ఎస్టీయు నుండి గోవింద్, గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపుల్లో వైద్యపరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**చాగలమర్రి,మే23,ప్రభాతవార్త:** మండల కేంద్రాల్లో, గ్రామాల్లో ఉన్న మెడికల్ షాపుల్లో వైద్యపరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలతోపాటు షాపును సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రమైన చాగలమర్రిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ షాపుల్లో మందుల షాపుల నిర్వాహకులు తమ షాపుల్లోనే రోగులకు చికిత్సలు నిర్వహిస్తున్నారని తమకు ఫిర్యాదులు అందాయన్నారు. డాక్టర్లు సిఫార్సులు చేసిన చిటీలతోనే మెడికల్‌షాపుల వారు మందులు ఇవ్వాలని తెలిపారు. మెడికల్‌షాపుల నిర్వాహకులు చికిత్స నిర్వహిస్తే కఠిన చర్యలతోపాటు సంబంధిత షాపుల అనుమతి రద్దు చేయడం జరుగుతుందన్నారు. మందులు కొనుగోలు చేసిన వారికి బిల్లులు తప్పకుండా ఇవ్వాలన్నారు. అలాగే ఆర్‌ఎంపీలు ప్రాథమిక చికిత్సలు మాత్రమే నిర్వహించాలన్నారు. ఎంబీబీఎస్ చదివిన డాక్టర్ల తరహాలో పెషేంట్లకు చికిత్స నిర్వహిస్తే వైద్యం వికటించి రోగులకు జరగరానిది జరగవచ్చని అందువల్ల ప్రథమ చికిత్స చేసి వైద్యపరీక్షల కోసం సిఫార్సులు చేయాలన్నారు. రోగుల విషమ పరిస్థితిని బట్టి సమీపంలోని ఆసుపత్రికి తరలించాలని సూచించారు. మెడికల్‌షాపుల్లో ట్రీట్‌మెంట్ చేయడం పై సంబంధిత అధికారులకు తనిఖీలు చేసేందుకు ఆదేశాలు జారీ చేస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట డాక్టర్ ప్రసన్న లక్ష్మి, వైద్యులు ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

# గురుకుల పాఠశాలకు ఐదుగురు విద్యార్థుల ఎంపిక

**బేతంచెర్ల,మే23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు ప్రభుత్వ బీసీ గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు వాసు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఉసేనయ్య గురువారం తెలిపారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలో చేరేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో వాసు స్కూల్ నందు 4వ తరగతి చదువుతున్న జి.సుదర్శన్, జి.మద్దిలేటిస్వామి, బి.పవన్‌రాజు, బి.వర్షిత, జి.మధుచరణ్‌లు పరీక్షలకు హాజరుకాగా ఫలితాల్లో డోన్, బేతంచెర్ల, బనగానపల్లెలోని బీసీ గురుకుల పాఠశాలలకు వారు ఎంపికైనట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థులు ప్రభుత్వ గురుకుల పాఠశాలలకు ఎన్నికవ్వడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

# ఈ అపరేషన్‌తో ప్రజల్లో చైతన్యము

**కోవెలకుంట్ల,మే 23,ప్రభాతవార్త**

ఈ అపరేషన్‌తో ప్రజల్లో చైతన ్యము కలుగుతుందని అళ్లగడ్డ డియస్‌పి బాబాపక్రుద్దీన్ అన్నారు.జిల్లా యస్‌పి అదేశాల మేరకు కోవెలకుంట్ల సర్కిల్ పరిదిలోని అల్వకొండ గ్రామంలో ఈ అపరేషన్‌లో బాగంగా కవాత్ నిర్వహించి ప్రజలతో మమేకమై వారిని చైతన్య పరచారు. ముఖ్యంగా ఐదు సంవత్సరాలకు ఒక సారి ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి. కాని మీరు మాత్రమే రాజకీయాలోకి వెళ్లకుండా ఒకరిపై మరోకరు దాడులు చేసుకుండ ఉండాలని చెప్పారు. మీరు నాయకులపై అబిమానము ఉంటే వారి దగ్గరకు వెళ్లి శుబాకాంక్షలు చెప్పి రండి కాని ఘర్షలకు పాల్పడకూడదని చెప్పారు. అలాగే కౌ ంటింగు అనంతరము సభలు సమావేశాలు ర్యాలీ అన్నింటిని నిషేదించామని చెప్పారు. వాటితో పాటు బాణా సంచ కాల్చకూడదని చెప్పారు. అలాగే పెట్రోలు బంకుల యందు బాటిల్స్‌లో పెట్రోలు నింపరాదని చెప్పారు. అనంతరముసాయంత్రము సిఐ జయచంద్ర యస్ఐలు వరప్రసాదు, రామ మోహన్‌రెడ్డి సర్కిల్ పరదిలోని కలుగొట్ల గ్రామంలో కార్డ్అండ్‌సెర్చ్ అపరేషన్ చేయడము జరిగింది. ఈ అపరేషన్‌లో బాగంగా కలుగొట్ల గ్రామంలో ట్రబుల్స్ మాంగర్స్ రౌడీ సస్పెక్ట్ షీట్లు ఉన్న వారిని అదేవిదముగా అనుమానం ఉన్న వారి ఇల్లు తనికీ చేయ్యడము జరిగింది.ఈ తనికీల్లో సరైన పత్రాలు లేని 11మోటారు సైకిల్స్‌లను సీజ్ చేయడము జరిగింది.తరువాత ప్రజలతో మీటింగ్ ఏర్పాటు చేసి జూన్ 4వతేదిన అనరగా ఎలక్షన్ కౌంటింగు రోజున అందరూ గ్రామంలోనే ఉండాలని బయటకు ఎక్కడికి పోవద్దని 144సెక్షన్ అమల్లో ఉన్నందున ర్యాలీలు, చేయ్యడము టుపాసులు కాల్చడము నిషేదమని చెప్పారు. ఈ నిబందనలు అతిక్రమిస్తే చట్టం ్రపకారము తగిన చ్యలు తీసుకుంటామని చెప్పారు.

# ఘనంగా రేణుకాఎల్లమ్మ తిరుణాల

**వెల్దుర్తి,మే23,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలో వెలసిన రేణుకాఎల్లమ్మ ఆలయంలో గురువారం తిరుణాల మహోత్సవం అశేషభక్తజనుల నడుమ ఘనంగా నిర్వహించారు.బొమ్మన కుటుంబీకుల ఇంటి ఆడపడచుగా పిలువబడే రేణుకా ఎల్లమకు ముందుగా వారి ఇళ్ల నుంచి పూజా సామాగ్రి,బోణాలు మేళతాళాలతో తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు.గ్రామపెద్దలు కుటుంబసభ్యులతో కలిసి ఆలయానికి వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులు అమ్మవారికి పూజలు చేశారు.అమ్మవారికి కుంకుమార్చన,అభిషేకం,పుర్ణాహుతి,బోణాల సమర్పణ చేశారు.ఆలయ ప్రాంగణంలోనే రథోత్సవ కార్యక్రమం వైభవంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

**నందికొట్కూరు,మే 23,ప్రభాతవార్త:**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను ఇంటర్మీడియెట్ అడి ్మషను ప్రారంభమయినట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ షేక్‌శావలి తెలిపారు.పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యా ర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాలలో పనివేళలలో సంప్రదించ వచ్చునని ఆయన తెలిపారు.

# ఎస్ఆర్ కళాశాల గుర్తింపు రద్దుచేయాలి : ఏఐఎస్ఎఫ్

**కర్నూలు విద్య, మే 23, ప్రభాతవార్త:**

ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి వేసవి సెలవుల్లో కూడ క్లాసులు నిర్వహిస్తున్న ఎస్ఆర్ ఇంటర్మీడియట్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపును రద్దుచేయాలని ఏఐఎస్ఎఫ్ ఎస్ఆర్ కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్బంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అడ్మిషన్లు నిర్వహించుకుంటూన్నారని ఎస్ఆర్ కళాశాల డబ్బే ధ్యేయంగా నడుస్తున్నాయని నగరంలోని గాంధీనగర్‌లో ఉన్న ఇంకా బిల్డింగ్ పూర్తికాని ఎస్ఆర్ కళాశాల అక్రమంగా అడ్మిషన్లు నిర్వహించుకుంటూ అక్కడే విద్యార్థులకు క్లాసులు బోధిసు ్తన్నారని ఇది చాల సిగ్గుచేటైన విషయమన్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కినా ఇంటర్మీడియట్ అధికారి ఆర్ఐఓ ఏమాత్రం పట్టి పట్టనట్లు ఆయన రూంకు మాత్రమే పరిమితమయ్యారని విద్యార్థుల భవిష్యత్తును ఏమాత్రం పట్టించుకోవడం లేదని అటువంటి ఆర్ఐని తొలగించి ఎస్ఆర్ కళాశాల యాజమాన్యం మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి సి అశోక్, నాయకులు నవనీత్, సూరి, మెహబూబ్ బాష, శ్రీను, నరేంద్ర, షఫి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలక్షేత్రంలో లక్ష కుంకుమార్చన

**శ్రీశైలంప్రాజెక్టు,మే23,ప్రభాతవార్త**

వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్బంగా గురువారంనాడు సాయంత్రం శ్రీఅమ్మవారికి లక్షకుంకుమార ్చన జరిపించబడింది.ఈ లక్ష కుంకుమార్చనలో భక్తులు పరోక్ష సేవగా పాల్గొనే అవకాశం కూడా కల్పించబడింది.కాగా మొత్తం 28 మంది భక్తులు పరోక్షసేవగా ఈ కుంకుమార్చనను జరుపుకున్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు తదితర ప్రాంతాలతోపాటు అమెరికా,ఆస్ట్రేలియా,ఖతార్ దేవాలలోని ప్రవాస బారతీయులు కూడా పూజలను నిర్వహించుకోవడం జరిగింది.లక్షకుంకుమార్చనలో ముందుగా పూజసంకల్పం పఠించబడింది.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజను నిర్వహించడం జరిగింది.అనంతరం లక్షకుంకుమార్చన జరిపించబడింది.కాగా మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉందని,ఈ కుంకుమ ద్రవ్యముతో అమ్మవారిని అర్పించడం విశేష ఫలదాయకమని పండితులు పేర్కంటున్నారు.కాగా శ్రీశైలక్షేత్రానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా ఆర్జితసేవలను పరోక్షంగా జరిపించుకునేందుకువీలుగా దేవస్థానం ఈ ఆర్జితపరోక్షసేవను నిర్వహిస్తోంది.ఈ పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.భక్తులు సేవారుసుమును డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.శ్రీశైలదేవస్థానం.ఓఆర్‌జి లేదా ఏపి టెంపుల్స్.ఓపి.గోఓవి.ఇన్ ద్వారా చెల్లింపు చేయవచ్చు.ఇతర వివరములకు దేవస్థానం సమాచార కే ంద్రం పోన్ నెంబర్లు 8333901351/52/53 లను సంప్రదించవచ్చును.

# స్క్వాడ్..స్క్వాడ్..(విజిలెన్స్ దాడులు)

**– విజిలెన్స్ అధికారులు రాకముందే కిరాణ షాపులు బంద్**

**– అధికారులు దాడుల కంటే ముందు సమాచారం**

**– మీడియేటర్‌గా వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు**

**ఆదోని,మే 23,ప్రభాతవార్త :** ముఖ్యంగా కిరాణ షాపుల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న సరుకులు కొన్ని వస్తువులపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి జరిమానా విధిస్తారు. అయితే ఆదోని పట్టణంలో మాత్రం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తారనే సమాచారం కిరాణ షాపు



యజమానులకు ముందుగానే కొందరు మీడియేటర్లు సమాచారం అందిస్తున్నారని దీంతో ముందుగానే కిరాణషాపు యజమానులు దుకాణాలు మూసి వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గురువారం పట్టణంలో చాలా కిరాణ షాపులు మూసివేశారు. ఎందుకు మూసివేశారని అడుగగా స్క్వాడ్ వచ్చిందని అందుకే మూసి వేశామని కొందరు షాపు యజమానులు సమాధానం ఇచ్చారు. స్క్వాడ్ రాకముందే కిరాణ షాపులు మూసివేస్తే అధికారులు ఇంకెక్కడ దాడులు నిర్వహిస్తారు. నామమాత్రంగా దాడులు నిర్వహించి విజిలెన్స్ అధికారులు వెళ్తున్నారు. దుకాణం యజమానులకు అధికారులకు మద్యగా కొందరు మీడియేటర్లు ఉంటూ షాపు యజమానుల దగ్గర కొంతమేర ముడుపులు తీసుకుని అధికారులకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం. ఈ మొత్తాన్ని విజిలెన్స్ అధికారులకు అందచేస్తారో లేదో ఆ సంగతి పక్కన పెడితే కిరాణ షాపు యజమాన్యాల దగ్గర మాత్రం వేల రూపాయలలో బజారులో వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గురువారం విజిలెన్స్ అధికారుల దాడులు నిర్వహిస్తారని ఆదోని బజార్‌లో చాలా కిరాణ షాపులను మూసివేశారు. ఇదే విషయమై శానిటేషన్ అధికారి హరిని ప్రభాతవార్త వివరణ కోరగా విజిలెన్స్ అధికారులు తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని తెలిపారు.

# శ్రీశైల గిరి ప్రదక్షిణ

**శ్రీశైలంప్రాజెక్టు,మే23,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు వైశాఖశుద్ధ పౌర్ణమి సందర్బంగా దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరిగింది. శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహరతుల అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేపు చేయించి ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి.తరువాత శ్రీస్వామి అమ్మవార్ల పల్లకీ ఊరేగింపుతో శ్రీశైల గిరిప్రదక్షిణ ప్రారంబం కావడం జరిగింది.ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధర మండపం,అంకాళమ్మ ఆలయం,నందిమండపం,గంగసదనం వలయదారి మీదుగా తదితర ప్రాంతాలను కలియ తిరిగి అనంతరం శ్రీగిరిప్రదక్షిణ ముగిసింది.అదే విధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరిగింది.గిరిప్రదక్షిణ అనంతరం భక్తులందరికి శ్రీస్వామివార్ల దర్శనం కల్పించబడింది.శ్రీగిరి ప్రదక్షిణలో శ్రీశైలందేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, పర్యవేక్షకులు అయ్యన్న,అర ్చకస్వాములు,భక్తులు పాల్గొన్నారు.

# వెంకవదూత మఠం పీఠాధిపతికి సతి వియోగం..

**–మఠంలో దైవసంభూతురాలు అవ్వగా రత్నమ్మవ్వ శివనైక్యం..**

**–విలపించిన పలు గ్రామాల ప్రజలు..పార్థీవదేహంను సందర్శించిన పలువురు ప్రముఖులు..**

**అర్లబండ(కోసిగి), మే 23, ప్రభాతవార్త :** రజితాద్రి కొండపై వెలసిన అంభాభవాని మఠం, వెంకవదూత పీఠాధిపతి శ్రీశ్రీ మర్రిస్వామి వారి సహధర్మచారిణిదైవ సంభూతురాలు మఠంలో అవ్వగా కొలవబడుతున్న శ్రీశ్రీ రత్నమ్మవ్వ(56) గురువారం శివనైక్యం చెందారు.. కోసిగి మండలం అర్లబండ గ్రామంలో వెండికొండపై ఉన్న వెంకవదూత మఠంలో అంభాభవానిన్ని సాక్షత్కరించిన మర్రిస్వామి స్వాముల సతీమణి రత్నమాంబవ్వ ప్రజల చేత దైవసంభూతురాలుగా కొలవబడుతూ భక్తుల కోర్కెలను తీర్చే విధంగాఅమ్మవారి సన్నిధిలో పూజలు చేస్తూ అమ్మవారిని ప్రసన్నం చేసుకుంటుందని భక్తుల విశ్వాసం.. అంతేకాక మఠంపీఠాధిపతి మర్రిస్వామి స్వాములకు చేదోడుగా ఉంటూ మఠంను చూసు కుంటూ ఉండేదని భక్తులు తెలుపుతున్నారు.. ముఖ్యంగా ప్రతి సంవత్సరం జరిగే అంభాభవాని రథోత్స వాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే విధానంలో అవ్వ రత్నమ్మ ఎంతో కీలకంగా వ్యవహరించేదని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు..కాగా గత కొంత కాలంగా అవ్వకు మధుమేహంతో బాధపడుతుండేదని అయితే గంగావతిలో వైద్యం చేసుకుంటునే గురువారం స్వర్గస్తులైనట్లు భక్తులు తెలుపుతున్నారు.. మఠం పీఠాధిపతి సహధర్మచారిణి రత్నమ్మవ్వ పరమపదించారని తెలుసుకున్న పలు గ్రామాలకు చెందిన ప్రజలు, భక్తులు బోరున విలపించారు..ప్రజలు, భక్తులు తండోప తండాలుగా వచ్చారు..

**అవ్వ పార్థీవదేహంను సందర్శించిన మురళీమోహన్‌రెడ్డి:** వెంకవదూత మఠం దైవ సంభూతురాలు రత్నమ్మవ్వ స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసారు.. ఈ మేరకు ఎంఎల్ఎ తరుపున కోసిగి మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి రత్నమ్మవ్వ పార్థీవదేహాన్ని సందర్శించారు.. అర్లబండ గ్రామంలోని వెండికొండపైకి చేరుకునిపూలమాలలు వేసి ప్రత్యేక నివాళ్లిలర్పించారు.. భక్తిశ్రద్ధలతో అవ్వకు ప్రణామం చేసి తన భక్తిని చాటుకున్నారు.. పీఠాధిపతి మర్రిస్వామి స్వాములను ఎంఎల్ఏ తరుపున పరమర్శించారు..

# అందరికి ఉపాధి పనులు కల్పించాలి

**కొత్తపల్లి, మే 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివపురం గ్రామంలో ఉపాధి పని అడిగిన ప్రతి కూలీకి పనులు కల్పించాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.స్వాములు, రగామ కమిటీ అధ్యక్షులు సత్యరాజు డిమాండ్ చేశారు. గురువారం గ్రామ సచివాలయం వద్ద ఉపాధి కూలీలతో కలిసి ధర్నా నిర్వహించి పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు శివపురం గ్రామంలో కొంతమందికి మాత్రమే ఉపాధి పనులు కల్పిస్తున్నారని, ఎస్సీలు, మైనార్టీలకు గత నెల రోజులుగా ఉపాధి పనులు ఇవ్వడంలేదని, పనులు అడిగితే ప్రక్క గ్రామాలలో బండరాళ్ళపైన గుంతలు తీయాలని చేయలేని పనులను పెడుతూ ఉపాధి కూలీలను దూరం చేస్తున్నారని వారు విమర్శించారు.ఇప్పటికైన అధికారులు స్పందించి జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి ఉపాధి పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామినథం, జి.దాసు,నాగమ్మ, భరరత్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ

**శ్రీశైలంప్రాజెక్టు,మే23,ప్రభాతవార్త :**

వైశాఖశుద్ధ పౌర్ణమి సందర్బంగా దేవస్థానం గురువారం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## పోలీసు స్టేషన్ వద్ద మహిళలు ధర్నా



**నందికొట్కూరు,మేఏ 23,ప్రభాతవార్త:** పట్టణంలోని రజకుల కాలనీకి చెందిన రజియాబి అనే మహిళా తనను రజక మురళీ అనే వ్యక్తి వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసిన పోలీసులు కేసు నమోదు చేయలేదని మహిళా సంఘం ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ వద్ద ధరా ్న చేసి అనంతరం కేజి రోడ్డుపై భైఠాయించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో విలేకర్లతో రజియాబీ మాట్లాడుతు రెండు సార్లు కేసు పెట్టేందుకు స్టేషన్‌కు వచి ్చన నన్ను ఫిర్యాదు రాలుని అని కూడా చూడకుండా సి.ఐ. జి.ప్రకాష్‌కుమార్ మురళీ ఎదురుగానే నన్ను అవమానకరంగా మాట్లాడడం జరిగిందని ఆమె తెలిపారు. న్యాయం చేయాలని కోరుతు స్టేషన్‌కు వచ్చిన వారిని అవమాన పరచడం దారుణం అని దీనిపై జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని రజక మురళీపై కేసు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు స్పంధించి అతనిపై కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆంధోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు బీబీ, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు తప్పనిసరి..!

**పత్తికొండ,మే 23,ప్రభాతవార్త :** రైతులకు ఎరువులు,విత్తనాలు విక్రయించేటప్పుడు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు డీలర్లు,రైతులకు సూచించారు. గురువారం పట్టణంలోని 5 విత్తన షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా డీలర్లు విత్తనాలు,ఎరువులు విక్రయించేటప్పుడు రైతులకు బిల్లు ఇవ్వకుండ అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రైతులు ఎవ్వరు కూడా లూజు విత్తనాలు వాడకూడదని ఎందుకంటే విత్తనాల నాణ్యత మరియు మొలక శాతం తక్కువగా ఉంటుందన్నారు. లైసెన్సులు లేకుండ విత్తనాలను అమ్మిన యడల వారిపై కఠిన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు పెడతామన్నారు. ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా ఎవరైనా విత్తనాలు విక్రయించితే నా దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు

**పత్తికొండ,మే 23,ప్రభాతవార్త :** ఎవరైనా ఆకతాయిలు అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ మురళీమోహన్ హెచ్చరించారు. పట్టణంలో కాపురం ఉండే డి సుబ్రమణ్యం కూతురుని లైంగికంగా వేధిస్తూ ఫోటోలు ఫేస్‌బుక్,వాట్సప్‌లలో పెడతామని బ్లాక్‌మెయిల్ చేస్తూ ఆ అమ్మాయి వద్ద నుంచి వేలరూపాయల డబ్బులు తీసుకున్న సుధాకర్ తీసుకోవడమే కాకుండ ఇంకా మరికొద్దిగా ధనం కావాలని ప్రతిరోజు అమ్మాయిని వేధిస్తూ వెంటపడుతూ బ్లాక్ మెయిల్ చేసేవాడని తన కూతురు వెంట పడుతున్న సుధాకర్‌ను మందలించామని సుబ్రమణ్యం చెప్పగా సుబ్రమణ్యంపై మరియు వారి కుటుంబ సభ్యులపై సుధాకర్,తండ్రి చిన్న నరసప్ప,తల్లి ఈశ్వరమ్మ,బాబాయి పెద్ద నరసప్పలు దాడి చేసి మూగగాయాలు చేసినారన్నారు. దీంతో సుధాకర్,అతని తండ్రి,తల్లి,పెదనాన్నలపై పిఓసిఎస్ఓ సెక్షన్ మరియు ఐపిసి సెక్షన్ల ప్రకారం గురువారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పుస్తకాలు మంచి నేస్తాలు
## - గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ



**పగిడ్యాల, మే 23,ప్రభాతవార్త :** పుస్తకాలు మంచి నేస్తాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గురువారం వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పుస్తకాలు మంచి నేస్తాలనీ ఒక మంచి పుస్తకం ఒక మంచి మిత్రునితో సమానమన్నారు. కావున పుస్తకాలతో ఎక్కువ కాలం గడిపిన చో మంచి విజ్ఞానం విద్యార్థులు మంచి విజ్ఞాన వంతులవుతారన్నారు. విద్యార్థుల కు మంచి సూక్తులు . 'చెడవకురా చెడెదవు " "కత్తికన్నా కలం మిన్న" "విద్యమూడో కన్నులాంటిది " "మంచిపనికి మించిన పూజలేదు" మొదలగు సూక్తులను గ్రంథాలయఅధికారిణి కె.మద్దమ్మ విద్యార్థులకు చదివి వినిపించారు.అదేవిధంగా పంచతంత్ర కథలలోని పాము స్వాభావం అనే కథను విద్యారులచేత చదవించి భావమును గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ వివరించారు. విద్యార్థులకు రోజు మాదిరిగా బిస్కెట్లు,అందజేశారు.

## విశేషంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,మే23,ప్రభాతవార్త :** వైశాఖశుద్ధ పౌర్ణమి సందర్భంగా దేవస్థానం గురువారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## వైభవంగా శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవ వేడుకలు

**పెద్దకడుబూరు,మే 23,ప్రభా తవార్త :** మండల పరిధిలోని చిన్నకడుబూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవ వేడుకలు గురువారం సాయంత్రం వేలాదిమంది భక్తుల మద్య అంగరంగ వైభవంగా జరిగింది. రథోత్సవ వేడుకల సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వాముల వారికి భక్తులు ఉదయం నుండే వివిధ రకాల పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం కలశాలు,పూర్ణకుంభాలతో మహిళలు ఊరేగింపుగా వచ్చి స్వాముల వారికి నైవేద్యం సమర్పించారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేలాదిమంది భక్తుల మద్య రథోత్సవాన్ని లాగారు. రథోత్సవ వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ మహేష్‌కుమార్ ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జాము రాజేశ్వరి,సర్పంచ్ అనసూయమ్మ,వైసిపి నేతలు రామ్మోహన్‌రెడ్డి,చంద్రరెడ్డి,టిడిపి నేతలు రమాకాంత్‌రెడ్డి,ఎంజి నరసన్న,లక్ష్మన్న,దశరథ రాముడు,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు



**చాగలమర్రి,మే23,ప్రభాతవార్త:** రాష్ట్రంలో క్షయవ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉపసంచాలకులు, జిల్లా అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ నోడల్ అధికారి రామనాథరావు చెప్పారు. గురువారం ఆయన జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణతో కలిసి చాగలమర్రి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీచేసి అనంతరం బీసీజీ టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 5లక్షల మందికి బీసీజీ టీకాలు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. 18 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాలు పైబడిన వారికి జిల్లాలోని 516 సచివాలయాల పరిధిలో ప్రతి గురువారం ఈ టీకా వేయడం జరుగుతుందన్నారు. టీకా వేయించుకోవడం వలన ఎటువంటి దుష్ప్రాభావలు ఉండవని టీకా వేయించుకున్న వారి యోగక్షేమాలను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలల్లో మందుల కొరతలేదన్నారు. ప్రజలు ఎవరైనా విషపు పురుగుల కాటుకు గురైతే అన్ని ప్రభుత ్వ వైద్యశాలల్లో స్నేక్ సూది మందు అందుబాటులో ఉంటుందన్నారు. 3 నెలలపాటు 12 విడతల్లో ఈ టీకా వేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ టీకా వేయించుకుని సహకరించాలని ఆయన కోరారు. ఈ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ప్రసన్నలక్ష్మి, జిల్లా మలేరియా నివారణ అధికారి వరప్రసాద్‌రెడ్డి, మండల వైద్యాధికారి ఇమ్రాన్, సీహెచ్‌వో రమణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ రమణమ్మ, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ల్యాబ్‌టెక్నిషియన్ నాయక్, ఫార్మసిస్ట్ రాజేష్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్ఞానమందు అభివృద్ధిని పొందాలి....
## - దైవ ప్రసంగీకులు తిమోతి



**ఆదోనిలీగల్, మే23, ప్రభాతవార్త;** దేవుని కృప చాలా అవసరమని, జ్ఞానమ ందు అభివృద్ధిని సాధించాలని పట్టణంలోని సీయోను మందిర దైవ ప్రసంగీకులు తిమోతి పేర్కొన్నారు. గురువారం విరామ బైబిల్ పాఠశాలలో భాగంగా నాలుగవ రోజు విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ తరగతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షనతో పాటు దైవ జ్ఞానము కూడా అత్యంత అవసరమన్నారు. నేటి సమాజంలో మానవ మనుగడ సాధించాలంటే ప్రతిఒక్కరూ దైవ జ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు. దైవ జ్ఞానానికి మించిన జ్ఞానం వేరేది లేదన్నారు. దైవ జ్ఞానంతోనే సర్వము సాధ్యమన్నారు. క్రమశిక్షణ లేని జీవితం వ్యర్థమన్నారు. ఆటపాటలతో ఆధ్యాత్మిక జ్ఞానం గురించి క్షుణ్ణంగా శిక్షకులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీల్లో పైరవీలు ఉండరాదు
### -గవర్నమెంటు ప్రత్యేకంగా ఇచ్చే ఉత్తర్వులు రద్దుచేయాలి -ఎస్టీయు



**నంద్యాల విద్య, మే 23, ప్రభాతవార్తః** ప్రస్తుతం విద్యా ్య వ్యవస్థలో పలుకుబడి ఉన్న రాజకీయ నాయకుల అండదండలు ఉన్న ఉపాధ్యాయులకు గవర్నమెంటు ప్రత్యే ్యకంగా ఉత్తర్వులు ఇచ్చి వారు కోరుకున ్న ప్రదేశాలకు బదిలీలు చేయడం తీవ్రమైన చర్య అని ఎస్టీయు రాష్ట్ర సెక్రెటరీ ఈపూరి వెంకట గోపాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం ఎస్టీయు భవన్‌లో మౌలాలి అధ్యక్షతన ప్రత్యే ్యక సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల ఖాళీలన్ని పైరవీలతో భర్తీచేయడం వల్ల ఉపాధ్యాయులు నాల్గవ క్యాటగిరికే బదిలీలు జరుగుతున్నాయని ఇలాంటి చర్యలు ప్రభుత్వం నిషేధించాలనా ్నరు. ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన మే నెలలో ఉపాధ్యాయ బదిలీలను చేపట్టి అందరికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. నాల్గవ క్యాటగిరిలో పనిచేసే ఉపాధ్యాయులకు స్పెషల్ అలవెన్స్ ఉండేవిధంగా చూడాలని, క్యాన్సర్, గుండెజబ్బులు, వితంతువులు, అంగవైకల్యం కలిగిన స్పెషల్ క్యాటగిరి ఉపాధ్యాయులకు అనా ్యయం జరగకుండా వారికి ప్రిపరేషన్ ఉండేవిధంగా చూడాలని హెచ్‌ఎంలకు 4 సంవత ్సరాలు, ఉపాధ్యాయులకు 6 సంవత ్సరాలు కచ్చితంగా బదిలీలు ఉండేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామిరెడ్డి, నాగేంద్రకుమార్, సుబ్బయ్య, చంద్రశేఖర్, వెంకటేశ్వర్‌రావు, రమణారెడ్డి, శ్రీనివాసులు, పురుశోత్తమ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నీలకంఠమాచారి, తిరుపతయ్య, ఖాదర్‌వలితో పాటు పలువురు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల పంపిణికి ఏర్పాట్లు



**నంద్యాల విద్య, మే 23, ప్రభాతవార్తః**

ఈ ఏడాది పాఠశాలలు తెరిచే సమయానికి విద్యార్థులకు పంపిణి చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించి 5,44,949 పాఠ్యపుస్తకాల పంపిణికి రూట్ మ్యాప్‌ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ టెస్టుబుక్ మేనేజర్ భారతీదేవి ఇచ్చిన అదేశాల మేరకు అయా మండలాలకు 2024-25 సంవత ్సరానికి పాఠ్యపుస్తకాలను ఇవ్వనున్నారు. 24 ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హోలగుంద, హాలహర్వి, వెల్దుర్తి, కిష్ణగిరి, డోన్, ప్యాపిలి, నందికోట్కూరు, పగిడ్యాల, మిడుతూరు, జూపాడుబంగ్లా, పాములపడు, ఆత్మకూరు, కొత్తపల్లె, వెలుగోడు, గడివేముల, ఓర్వకల్లు, పాణ్యాం, నంద్యాల, బండిఆత్మకూరు, మహానంది మండలాల్లో ఎమ్మార్సీ కేంద్రాలకు చేరవేయనున్నారు. 25న గోస్పాడు, శిరివెళ్ల, రుద్రవరం, ఆళ్లగడ్డ, చాగలమర్రి, దొర్నిపాడు, బేతంచెర్ల, బనగానపల్లె, ఆవుకు, కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ, కల్లూరు, కర్నూలు, శ్రీశైలం మండలాలకు పాఠ్యపుస్తకాలను సరఫరా చేయనున్నారు. పాఠశాలలు తెరిచేరోజు నాటికి విద్యార్థుల చేతిలో జగనన్న విద్యాకిట్లు, బైలింగ్వల్ పాఠ్యపుస్తకాలు ఉండాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ అదేశాలు అమలులో భాగంగా ఈచర్యలు చేపట్టారు.

## అపరిశుభ్రత మధ్య అంగన్‌వాడీ కేంద్రాలు



**చాగలమర్రి,మే23,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రిలోని స్థానిక కోటగడ్డ వీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల వద్ద అపరిశుభ్రంగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయ కార్యకర్తలు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కేంద్రానికి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు వస్తుంటారు కనుక కే ంద్రాల చుట్టు పరిశుభ్రంగా ఉండాల్సి ఉంటుంది. అయితే కేంద్రాల చుట్టు నివాసమున్న గృహాలు చెత్తా చెదారం, వ్యర్థపదార్థాలు కేంద్రాల సమీపంలోనే వేస్తున్నారు. వ్యర్థ పదార్థాలు కుళ్లిపోయి దుర్గాంధంతో కూడిన దుర్వాసన వస్తుంది. దీంతో అభంశుభం తెలియని చిన్నారులు, బాలింతలు, గర్భవతులు రోగాలబారిన పడతారని వాటిని వెంటనే చర్యలు చేపట్టి శుభ్రపరచాలని పలువురు కోరుతున్నారు.

## పగిడ్యాల ఆరోగ్యఉపకేంద్రంలో వాక్సినేషన్‌ను పరిశీలించిన జిల్లా అదనపు వైద్యాధికారి శారదాబాయి



**పగిడ్యాల, మే 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల సచివాలయం సమీపంలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రంలో వాక్సినేషన్ ప్రక్రియను నంద్యాల జిల్లా అదనపు వైద్యాధికారిడాక్టర్ శారదాబాయి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పేషెంట్లకు బిసిజి వ్యాక్సినేషన్ వేసిన అర్థకంటవరకు మీ పర్యవేక్షణలోఉంచుకుని హెల్త్ ఎడ్యుకేషన్ ఇచ్చిన అనంతరం పంపాలనీ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులు డాక్టర్ మోహన్, డాక్టర్ అనిల్ కుమార్‌లకు సూచించారు. ఏమైనా పేషెంటుకు లకు రియాక్సన్ వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులకు తక్షణమే సమాచారం ఇచ్చి రెఫర్ చేయాలనీ సిబ్బందికి సూచించారు. బిసిజి వ్యాక్సినేషన్ వేసిన పేషెంటు లకు 3సంవత్సరాలు మనం పాలఫ్‌చేయాలన్నారు. మొదట నెలలో 3సార్లు పరిశీలించాలనీ అనంతరం 6నెలలకు ఒకసారి పరిశీలించినవలసి వుంటుందికావున పేషెంటు కంప్లెంటు రిజిస్టర్‌లోపేషెంటు సెల్‌నెంబరు కచ్చితంగా తీసుకోవాలన్నారు. ఈ బిసిజి వ్యాక్సిను 18సంవత్సరల లోపు కలవారికి పెగ్నెట్ మథర్స్‌కు లాక్టింట్ మథర్స్‌కు,హెచ్ఐవి పెషెంట్లకు, క్యాన్సర్, పేషెంట్లకు హైరిస్క్‌బిహేవియర్స్‌కు, లాస్ట్ 3నెలలలో రక్తమార్పిడి చేసుకున్నవారికి పేషెంట్లకు ఇవ్వకూడదన్నారు. క్షయవ్యాధి నివారించేందుకు ఈ వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందనీ జిల్లా అదనపు వైద్యాధికారి శరదాబాయి అన్నారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రవైద్యాధికారి డాక్టర్ మోహన్ మాట్లాడుతూ ప్రస్తుతం టిబి కోరకుమందులు మింగుతున్న వారికి టి.పి.టి మందులు వాడుతున్న వారికి ఇవ్వకూడదనీ సిబ్బందికి సూచించారు. ఒక వేళ టిబి పేషెంట్‌లకు,టిపిటి మందులు మింగుతున్న వారికి వాక్సినేషన్ వేయాలంటే వారికి పూర్తి చికిత్సఅయిన 4వారాల అనంతరం వా ్యక్సినేషన్ వేయవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్‌కుమార్, సిహెచ్ఓ టి.రామగుర్రప్ప, సూఫర్‌వైజర్లు ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**దేవనకొండ,మే 23,ప్రభాతవార్త :** రక్తపోటు,షుగర్,రక్తహీనతలాంటి సమస్యలున్న హైరిస్క్ గర్భిణుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కరిడికొండ గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చిన సమయం నుండి వారి ఆరోగ్యం పట్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రసవ ప్రణాళిక పక్కాగా నిర్వహించాలన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ అంటే తల్లి కడుపులో ఆరోగ్యంగా పెరగవలసిన బిడ్డ కొన్నిసార్లు ఆ విధంగా పెరుగకపోతే హైరిస్క్ ప్రెగ్నెన్సీగా పరిగణిస్తారన్నారు. గర్భం దాల్చక ముందు కానీ తరువాత కానీ తల్లి అనారోగ్య సమస్యలతో ఉంటే గర్భిణి బరువు 90కేజీలు దాటితే,గర్భిణికి రక్తహీనత,అధిక రక్తపోటు,మధుమేహం ఉంటే,గర్భిణికి కవలలు ఉన్నా,ఒకరికి మించి శిశువులు పెరుగుతున్నా,కుటుంబ చరిత్ర అనగా జన్యులోపాలు,పుట్టిన తరువాత బిడ్డ చనిపోవడం, ప్రసవం కంటే ముందు బిడ్డ పుట్టడం,చనిపోవడం వంటి చరిత్ర ఉంటే మాత్రం హైరిస్క్ ప్రెగ్నెన్సీగా పరిగణించాలన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోషకాహార లోపం వల్ల పుట్టబోయే శిశువుల్లో అంగ వైకల్యం,మానసిక ఎదుగుదల సరిగా లేక పోవడం జరుగుతుందన్నారు. గర్భిణికి కాళ్లు,చేతులు వాపు,తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, ఎర్రబట్ట కావడం,పాలిఇపోవడము,చూపు మందగించడం వంటి సమస్యలుంటే ఆసుపత్రికి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ విజయభాస్కర్,ఆరోగ్య,ఆశా కార్యకర్తలు,ప్రొజెక్షనిస్ట్ ఖలీల్,వి రంగస్వామి,ఎంపిహెచ్ఈఓ జి శ్రీధర్,ఎంపిహెచ్ఎస్(ఎఫ్) హనుమంతమ్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు జర్నలిస్టులకు అందడం లేదు

**కర్నూలు విద్య, మే 23, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లాలోనే ప్రైవేట్ పాఠశాలలన్నింటిలో జర్నలిస్టుల పిల్లలకు 100శాతం రాయితీ ఇవ్వాలని ఫోటో విడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మీసాల రామస్వామి కోరారు. గురువారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోనే విద్యాశాఖాధికారి కె సామ్యూల్‌ను కలిసి ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు 100 శాతం రాయితీ ఇవ్వాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఫోటో విడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మీసాల రామస్వామి మాట్లాడుతూ జర్నలిస్టులు ఆర్థికంగా చాల ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు అందడం లేదని, రైల్వే పాసులు నిలుపుదల చేశారని జర్నలిస్టులకు ఏ స్కీమ్ అందడం లేదన్నారు. ఈకార్యక్రమంలో మధసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు, సురేష్, శివయ్య, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## రైతులు వేరుశనగ విత్తనాలు సద్వినియోగం చేసుకోండి



**హోళగుంద,మే 23,ప్రభాతవార్త :** ప్రభుత్వం సబ్సిడీ కింద అందించే వేరుశనగ,జిలగ ఇతరిత్ర విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి లోకదల్ ఆనంద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయట మార్కెట్‌లో వేరుశనగ విత్తనాలు రూ.9500లు కాగా సబ్సిడీ 40శాతం రూ.3800లు పోను రూ.5700లు రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. 30కేజీల బ్యాగు రూ.1710, ఒక కిలో రూ.57లు ఉంటుందన్నారు. జీలుగ మండలానికి 25క్వింటాళ్లు వచ్చిందని క్వింటం రూ.4,400లకు అందచేస్తున్నట్లు తెలిపారు. పిల్లిపెసర 4క్వింటాలు వచ్చిందని కి ్వంటం రూ.6700లకు అందచేయడం జరుగుతుందన్నారు. పై విత్తనాలు కావాల్సిన రైతులు ఆర్‌బికె సెంటర్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. వేరుశనగ, కేవలం ఎర్రనేలలు ఉన్న రైతులకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే23,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోస ం శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకోని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు నిర్వహించబడ్డాయి.ప్రతి గురువారం దేవస్థానం(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పజ కార్యక్రమం నిరి ్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్దరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు,ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయులు వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపసు ్సచేసారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి



**కొత్తపల్లి,మే23,ప్రభాతవార్త :** మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని కొత్తపల్లి జెడ్పిటీసీ సభ్యులు సోమల సుధాకర్ రెడ్డి కోరారు.ఆయన గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తిరుపతయ్యకు జెడ్పిటీసీ సభ్యులు మృత్స్యకారులతో కలిసి మత్స్యకారుల సమస్యలపై వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం వెనకజలాలలో భాగమైన కృష్ణానది పరివాహక ప్రాంతాలలో సుమారు 1000 మృత్స్యకారు కుటుంబాలు చేపల వేట చేసుకుంటూ జీవనం సాగేస్తున్నారు.లింగమయ్య గడ్డ,ఎద్దులకోండ శివపురం గడ్డదుర్గ,పావురాల సరి,వజ్రలగుంత, శివునిగడ్డ,జొన్నసేల గడ్డ,పచ్చగుంటి,తుమ్మతోక ప్రాంతాలలో మత్స్యశాఖ అనుమతులతో చేపల వేట చేసుకుంటూ జీవనం సాగేస్తున్నారు.కొద్దిరోజులుగా అటవిశాఖ అధికారులు వారిని చేపలు పట్టకుండా ఆంక్షలు విధించడం భావ్యంకాదు అన్నారు.చేపలు తరలించే మరబోట్లను నిలిపివేసి మత్స్యకారుల జీవితాలతో చాలగాటం అడడం బాధకరమన్నారు.చేపలవేట నిలిపివేయడంతో మత్స్యకారులు ఉపాధికోల్పోయి రోడ్డునపడాల్సి వసు ్తందన్నారు.అటవిశాఖ అధికారుల నిర్ణయాలవల్ల వందలాది మత్స్యకారుల కుటుంబాలు పోషణ ఇబ్బందికరంగా మారిందన్నారు. మత్స్యకారుల సమస్యలు తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్పందించిన తహసీల్దార్ మత్స్యకారుల సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారం చుపిస్తామని హామిఇచ్చారు. కార్యక్రమంలో మత్స్యకారులు జంబులయ్య,కాశిం,చిన్నమల్లయ్య,లింగేష్,కన్నయ్య,రంగన్న తదితర మత్స్యకారులు పాల్గొన్నారు.

## జగనన్న సిఎం కావాలని అరుణాచలేశ్వరునికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పూజలు

**వెల్దుర్తి,మే23,ప్రభాతవార్త :** నిరంతం ప్రజల కోసం పాటుపడే జగనన్న ఏపికి మరోసారి ముఖ్యమంత్రి అయ్యేలా దీవించాలని తమిళనాడులోని అరుణాచలేశ్వరునికి గురువారం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ప్రత్యేక పూజలు చేశారు.అరుణాచలంలోని శ్రీ అన్నమలయార్ శ్రీ ఉన్నామలై అమ్మన్‌స్వామి వార్లను ఆమె కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకొని పూజలు చశారు.పౌర్ణమి సందర్భంగా అరుణాచలేశ్వరున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీదేవి తనను పత్తికొండకు మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందేలా ఆశీర్వదించవయ్యా అరుణాలవాస అని వేడుకున్నామన్నారు.ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని సుపరిపాలన అందిస్తూ సంక్షేమపథకాలను అమలుచేస్తున్న జగనన్న ఆయురారోగ్యాలతో కుటుంబసభ్యులతో సుఖసంతోషాలతో జీవనం సాగించాలని మొక్కుకున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బూర్గల సర్పంచ్ భువనేశ్వరమ్మ,మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రమణీయం.. కోసిగయ్య రథోత్సవం..

## - భారీగా తరలి వచ్చిన భక్తులు, నూతన వధూవరులు....



**కోసిగి, మే 23, ప్రభాతవార్త :** కోసిగి మండల ప్రజలకు ఇలవేల్పు అయిన శ్రీ కోసిగయ్య(ఆంజినేయ స్వామి) రథోత్సవం గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా రమణీయంగా జరిగింది. వంశ పరంపర సాంప్రదాయమైన దొర వంశీకులు శ్రీనివాసులదొర, బసవరాజుదొరలు, అలాగే దేవాలయ నిర్వహణాధికారి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.. కాగా ఉదయం నుండే స్వామి వారికి స్థానిక ఆంజినేయం(కోసిగయ్య)స్వామి దేవాలయం నందు అర్చకులు పూర్ణహుతి, ధ్వజారోహణ, ద్వాదశ ఆరాధన నిర్వహించి సాయంత్రం కోసిగయ్య దేవాలయం నుండి ప్రత్యేక పల్లకిలో స్వామివారిని తీసుకుని వచ్చి రథానికి దొర వంశీకుల కుటుంబం నుంచి కుంభం తీసుకురావడంతో పాటు గుమ్మడి కాయ కొట్టడడం జరిగింది.. అనంతరం స్థానిక తేరు మైదానం నందు పుష్పయాగం, చక్రతీర్థం గావించి వేలాది భక్తుల మధ్య రథాన్ని లాగారు. ఈ రథోత్సవంలో కొత్తగా పెళ్లి చేసుకున్న నూతన వధూ, వరులు జంటగా స్వామి వారి రథానికి భక్తి శ్రద్ధలతో పూజిస్తే వచ్చే సంవత్సరంలోపు సంతానం కలుగుతుందని ఇక్కడి వారి విశ్వాసం. దీంతో కొత్తగా వివాహం చేసుకున్న నూతన జంటలు ఈ రథోత్సవంలో పాల్గొని పూజించారు. అంతేకాక వేలాది మంది భక్తుజనులు హాజరై స్వామి వారి రథాన్ని లాగడానికి పోటీ పడ్డారు. తేరు మైదానంలో ఇరువైపుల వ్యాపార సముదాయాలు నిర్మించడంతో ఈ ప్రాంతానికి కాస్తా శోభ సంతరించుకుంది..ఈ రథోత్సవం చూడడానికి భక్తులు, ప్రజలు వ్యాపార సముదాయల భవనాలపై నుండి వీక్షించారు..దీంతో ఏలాంటి తొక్కిసలాట గానీ, అల్లర్లు గానీ చోటుచేసుకోలేదు..ఈ రథోత్సవ వేడుకల్లో ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తరుపున మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి హాజరైప్రత్యేక పూజలను నిర్వహించారు.. ఈయనతో పాటు ఎంపీపీ లవకుశ ఈరన్న,ఉరుకుంద ఈరన్న బోర్డు సభ్యులుబుల్లి నరసింహులు, బెలగల్ మల్లికార్జున గౌడ్, సీనియర్ నాయకులు నాడిగేని నాగరాజు, దొడ్డి నరసన్న, యువనాయకులు మఠం జగదీష్‌స్వామి, మాజీ ఎంపీపీ భీమక్క, మాజీ జెడ్‌పిటిసి దలవాయి మంగమ్మలు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ ప్రసాద్ నేతృత్వంలో పెద్దకడబూరు, కౌతాళం ఎస్ఐలు పర్యవేక్షణలో పూర్తి స్థాయిలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ రథోత్సవంలో ప్రజలు, భక్తులు అత్యంత ఉత్సహంగా పాల్గొని స్వామి వారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు.. కాగా ఈ రథోత్సవానికి సంబందించి దొర వంశీకులైన శ్రీనివాసులురాజు దొర. బసవరాజు దొరల నేతృత్వంలో కన్నుల పండుగగా కొనసాగింది.. అంతేకాక ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది..

# కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన



**కర్నూలు, మే 23, ప్రభాతవార్త :** మే 23 వ తేది సాయంత్రం నాటికి మీడియా సెంటర్, కమ్యూనికేషన్ సెంటర్, మోడల్ వివి ప్యాట్ కౌంటింగ్ బూత్ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీలోని కంట్రోల్ రూం లో స్ట్రాంగ్ రూమ్ లైవ్ ఫీడ్ ను పరిశీలించిన అనంతరం ఈవిఎమ్ యంత్రాలను భద్రపరచిన లైఫ్ సైన్స్ బ్లాక్ ను, కౌంటింగ్ హాల్ ను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తో కలిసి జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి. సృజన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా లైఫ్ సైన్స్ బ్లాక్ మూడవ అంతస్తులో కర్నూలు పార్లమెంటరీ నియోజకవర్గ కౌంటింగ్ హాల్ లో ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు మోడల్ కొరకు ఏర్పాటు చేసిన వివి ప్యాట్ కౌంటింగ్ బూత్ ను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నాణ్యతతో కూడిన మెటీరియల్ తో పాటు నలుగురు సభ్యులు లోపల కూర్చునే విధంగా వివి ప్యాట్ కౌంటింగ్ బూత్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..బ్యాంక్ లలో ఏ విధంగా అయితే క్యాష్ కౌంటర్ ఏర్పాటు చేసి ఉంటారో ఆ తరహాలో సంబంధిత మెటీరియల్ ఉపయోగించి 4 సభ్యులు లోపల కూర్చునే విధంగా వివి ప్యాట్ కౌంటింగ్ బూత్ ఏర్పాటు చేసే పనులు ఈరోజు సాయంత్రం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు..వివి ప్యాట్ కౌంటింగ్ బూత్ లలో కేవలం జరిగే ప్రక్రియ మాత్రమే లైవ్ ఫీడ్ లో కనిపించే విధంగా సిసి కెమెరాలు పెట్టాలని, ఎవరికి ఓటు పడిందనే విషయం మాత్రం కనపడకుండా చూసుకోవాలన్నా రు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్, పాణ్యం రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్, కర్నూలు రిటర్నింగ్ అధికారి భార్గవ్ తేజ, డిఆర్ఓ మధుసూదనరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, కుడా వైస్ చైర్మన్, వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారి ప్రతాప్ రెడ్డి, టీడ్కో ఎస్ఈ రాజశేఖర్ పాల్గొన్నారు..

# వైసిపి ఓడిపోతుందనే భయంతోనే దాడులు

## :-టిడిపి ఎ ంఎల్ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి

**మాధవరం(మంత్రాలయం),మే 23,ప్రభాతవార్త:** ఈనెల 13వ తారీఖున జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిపార్టీ ఓడిపోతుందనే భయంతోనే వివిధ ప్రాంతాల్లో దాడులకు పాల్పడుతోందని టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి అన్నారు.గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు వైసిపి పార్టీపై తీవ్ర వ్యతిరేకత కనిపించిందన్నారు. ఇందుకనుగుణంగానే ప్రజలు టిడిపి పార్టీని గెలిపించేందుకు ఓట్లు వేసినట్లు తెలిపారు.ఇప్పటికే వైసిపి పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందన్నారు.ఓడిపోతే మా పరిస్థితి ఏమంటూ నాయకులు అక్రమంగా దాడులకుపాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.కావున రాబోయేది టిడిపి ఉమ్మడి ప్రభుత్వమే అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి,రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్‌పై ఇద్దరిదీ అత్యశనే ?




**నంద్యాల, మే 23,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రెండు ప్రదాన పార్టీలు పోస్టల్ బ్యాలెట్‌పై అత్యశ పెట్టుకున్నారు.ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా వీటిపైనే పెద్ద చర్చ జరుగుతుంది. పోస్టల్ ఓట్లు మాకంటే కాదు మాకే అదికమంటు ఇరు పార్టీలు ఉద్యోగులపై ఎంతో నమ్మకముతో ఉన్నారు. ఎందుకుంటే లెక్కింపులో ముందుగా లెక్కించేది వాటినే కాబట్టి ఇరువురు దృష్టి సారించారు. రెండు పార్టీలు వారి ఓట్లరు పోల్ చేసుకున్నాయికూడా గతంలో ఈ పోస్టల బ్యాలెట్‌పై అంతగా చర్చ రాలేదు.అయితే ఈసారి ప్రభుత్వం ఉద్యోగులు పెద్ద ఎత్తున తమకే ఓటేశారని టిడిపినేతలు ప్రచారము చేసుకుంటుండగా కాదు ఉద్యోగులు చివరి నిమిషము మావైపే తిరిగారని వైసిపి అంటోంది.అయితే ఎవరికి అనుకూలంగా ఉన్న మీడియా వారివైపు ప్రచారము చేస్తోంది.2019 లో స్టోల బ్యాలెట్ ఎటూ పడ్డాయి.ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ పరిస్థితి ఏంటో చూడాలి 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో 295003 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 56545ఓట్లు చెల్లలేదు. పోలైన వాటిలో 238458 ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. చెల్లుబాటైన ఓట్లల్లో వైసిపి 136768 ఓట్లు, దక్కాయి టిడిపికి 81608 ఓట్లు వచ్చాయి.నసేనకు 11326ఓట్లు లబించాయి మిగిలిన 8756ఓట్లు వివిద పార్టీలు స్వతంత్రు అభ్యర్థులు దక్కించుకున్నారు. శాతంలో చూస్తే వైసిపికి 57.35శాతము టిడిపికి 34.22శాతము జనసేనకు 4.75 శాతము లబించాయిటిడిపి జనసేన రెండు పార్టీలకు కలిపి 39శాతము ఓట్లు వచ్చాయి. 2019 ఎన్నిరకల్లో వైసిపికి టిడిపి జనసేనల మద్య పోస్టల బ్యాలెట్ తేడా 18.34శాతము ఇక ఈ ఎన్నికలకు వచ్చే సరికి ఈ ఎన్నికల్లో మొత్తం 444218 మంఇ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌తో ఓటు హక్కును వినియోగించకున్నారు. గత ఎన్నికల్లో పోల్చితే 149215 మంది ఉద్యోగులు అదనముగా పోస్టల్ బ్యాలెట్ వేశారు. ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వేయడానికి ప్రభుత్వ వ్యతిరేకతగా టిడిపి ప్రచారము చేసుకు ంటుంది. పోస్టల్ బ్యాలెట సంఖ్యపెరగడానికి ఉద్యోగుల అసంతృప్తికి సంబందము లేదని వైసిపి అంటోంది.ఈ సారి ఎన్నికల్లో పని చేసేందుకు ఈసి నియంమించి ఉద్యోగుల సంఖ్య ఘననీయంగా పెరిగింది.సచివాయల సిబ్బందితో పాటు అంగన్‌వాడీలు ఎయన్‌యంలు జర్నలిస్టు ఇలా అందరికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ఈసి కల్పించింది.అందుకే ఎక్కువక మంది ఉద్యోగులు ఈ సదుపాయాన్ని వినియోగించుకున్నారనే వాదన ఉంది.అందుకే పోస్టల బ్యాలెట్ సంఖ య అదికమైంది, ఉద్యోగుల ఓట్లన్నీ ఏకపక్షంగా తమకే పడ్డాయని టిడిపి అంటుంది.కాని సచివాయల ఉద్యోగులు వైసిపికి ఓటు వేశారని వైసిపి నమ్ముతోంది.సచివాయల ఉద్యోగులు మొత ్ం 1.30 లక్షల ఓట్లు తమకే పడ్డాయని వైసిపి కూడా ఓవర్‌గా నమ్ముతుంది. గత ఎని్ల్లో తమకు అనుకూలంగా ఓటేసిన వారిన 50శాతము మందిని తీసివేసిన ఇంకా 50శాతము మంది తమకే ఓటేశారని దృడమైన విశ్వాసముతో వైసిపి ఉంది.ఈ లెక్కన పోలైన పోస్టల్ బ్యాలెట ్లోట్ల 2లక్షలకుపైగా తమకే వస్తాయనివైసిపి నేతలు కాకిలెక్కలు కడుతున్నారనే వాదనలు లేక పోలేదు.పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాలువల్లే తమకు జీతాలు లేట్ అవుతున్నాయనిఉద్యోగుల్లో జగన మీద ఉన్న అసంతృప్తి ప్రభుత్వ ఉపాద్యాయులకైతే తమతో జగన్ బాగా పని చేయిస్తున్నాడనే అసంతృప్తి కూడా ఉందిఅయితే జగన్‌కు మించి చంద్రబాబు హామీలు లిచ్చారు. సంక్షేమ పథకాలు ప్రకటించారు. జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఏడాదికి 57వేల కోట్లు బాబు ప్రకటించిన సంక్షేమానికి 1.60కోట్లు ఖర్చు అవుతుందని ఉద్యోగులు అంటున్నారు. మొత ్ం మీద పోస్టల బ్యాలెట్ బోనీ మాది కాదు మాది అంటు రెండు పార్టీ నేతలు కాకి లెక్కల్లోమునిగి తేలుతున్నారు. వీరి కాకి లెక్కలకు కేవలము 10 రోజుల్లో ముగింపు పలుకనుంది.

# బిసి బాందవులు కె ఇ మాదన్న




**కర్నూలు న్యూసిటి, మే 23, ప్రభాతవార్త:** బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి కీ,,శే,, కె ఇ మాదన్న గారని అనునిత్యం బిసిల సంక్షేమం కోసం పాటుపడిన బి సి బాందవులని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వర్‌యాదవ్ అన్నారు. గురువారం కెఈ మాదన్న వర్ధంతి సందర్భంగా వారికి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పెత్తందార్ల రాజ్యం నడుస్తున్నటువంటి తరుణంలో వారికి ఎదురు నిలిచినవారు మాదన్న అన్నారు. ప్రజానాయకుడిగా అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతికై ఎనలేని సేవలందించారని అలాంటి వారిని స్మరించుకుని వారు చూపిన మార్గంలో నేటి యువతరం ముందుకు వెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేంద్రకుమార్, సత్రం రామకృష్ణుడు, బాబురాజు, రజక రాంబాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల ట్రాపిక్ క్రమబద్దికరణకు నూతన వాహనాలు



**శ్రీశైలంప్రాజెక్టు,మే23,ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో వాహనాల ట్రాపిక్ క్రమబద్ధికరణకు దేవస్థానం అవసరాల నిమిత్తం రికవరి వాహనం,టోయింగ్ వాహనం,మరియు హైడ్రాలిక్ ఎలక్ట్రికల్ ల్యాడర్ వాహనం మూడు నూతన వాహనాలను శ్రీశైలదేవస్థానం కొనుగోలు చేయడం జరిగింది.వాహనాల ట్రాపిక్ క్రమబద్ధికరణ సమయంలో ఇబ్బందులను అధిగమించేందుకు ఈ రికవరి మరియు టోయింగ్ వాహనాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అదే విధంగా క్షేత్రపరిదిలో విధ్యుత్‌దీపాల మరమత్తుల కోసం హైడ్రాలిక్ ఎలక్ట్రికల్ ల్యాడర్ వాహనం కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.కాగా గురువారంనాడు ఈ మూడు వాహనాలకు గంగధర మండపం వద్ద ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి పూజాదికాలు నిర్వహించబడ్డాయి.ఈ పూజదికాల్లో దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు,డిఈఓ ఆర్.రమణమ్మ, సహాయ కమీషనర్ ఇ.చంద్రశేఖర్‌రెడ్డి,దేవస్థానం ఈఈ వి.రామకృష్ణ,ఏఈఓలు హరిదాసు,ఐ.ఎన్.వి.మోహన్,ప్రజాసంబందాల అధికారి టి.శ్రీనివాసరావు,శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్,ఇంచార్జ్ డిఈఈ పి.వి.సుబ్బారెడ్డి,పి.చంద్రశేఖరశాస్త్రి తదితరులు పాల్గోన్నారు.

# రాష్ట్రంలో వైసిపికి ఎదురుగాలి వీస్తుంది..!

## - ఉద్దేశపూర్వకంగానే అల్లర్లు..

## - చిన్నకడుబూరు ఆంజనేయస్వామిని దర్శించుకున్న రాఘవేంద్రరెడ్డి



**పెద్దకడుబూరు,మే 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపికి ఎదురుగాలి వీస్తుందని ఓటమి భయంతోనే వైసిపి నేతలు అల్లర్లకు పాల్పడుతున్నారని మంత్రాలయం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నకడుబూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయస్వామి రథోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు రాఘవేంద్రరెడ్డి చిన్నకడుబూరు గ్రామానికి వచ్చారు. రథోత్సవం సందర్భంగా గ్రామానికి వచ్చిన రాఘవేంద్రరెడ్డికి టిడిపి గ్రామ అధ్యక్షుడు యంజి నరసన్న,డోల్ రామాంజనేయులు,కల్లు లక్ష్మన్న,నల్లారెడ్డి తదితరులు ఘనస్వాగతం పలికి శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ జూన్ 4న వెలువడే ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని అధికారం చేపడుతుందన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరడం ఖాయమన్నారు. పోలింగ్ బూత్‌లోకి చొరబడి అల్లర్లు సృష్టించిన వైసిపి నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తమపై తమ పార్టీ కార్యకర్తలపై ఆంజనేయస్వామి ఆశీస్సులు చల్లగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేసిన నాలుగు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జిరాక్స్ సెంటర్ వ్యక్తిపై ఆర్టీసి ఎస్ఐ దాడి

**నంద్యాల క్రైం, మే 23, ప్రభాతవార్తః** నంద్యాలలో ఆర్టీసిలో ఎస్ఐగా విధులు నిర్వహించిన రామకృష్ణ అనే వ్యక్తి జిరాక్స్ సెంటరు నడుపుతున్న వ్యక్తిపై దాడిచేశారని నంద్యాల టూటౌన్ సిఐ రాజారెడ్డి తెలిపారు. జిరాక్స్ విషయంలో యువకుడిపై దాడికి పాల్పడ్డారని ఆయన తెలిపారు. సిఐ వివరాలో ్కి వెళ్లితే జిరాక్స్ కాపీ రూపాయకే ఇవ్వాలంటూ తాను ఆర్టీసిలో సెక్యూరిటి ఎస్ఐగా పనిచేస్తున్నానని బెదిరింపులకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. అక్కడే ఉన్న స్థానికులు ఏ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్నారని అడగ్గా పొంతన లేని సమాధానాలు చెప్పిన ఆ ఎస్ఐ అన్నారు. యువకుడిపై దాడిని పక్కదుకాణాల వారు అడ్డుకున్నప్పటికి రామకృష్ణ అతనితో పాటు మరో వ్యక్తి పిడిగుద్దులతో దాడిచేసి మూగదెబ్బలు కొట్టి ఇద్దరిని గాయపరిచారిచారన్నారు. తాను ఎస్ఐని అని చెప్పడంతో అనుమానం వచ్చిన స్థానికులు జిల్లా ఎస్పీకి ఫోన్‌ద్వారా సమాచారం అందించారు. ఆయన అదేశాల మేరకు ఆర్టీసి ఎస్ఐని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌శాఖ పేరును వాడుకోవడంపై జిల్లా పోలీస్ అధికారులు ఆ సెక్యూరిటి ఎస్ఐపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి గురైన పత్తి వెంకట సత్య ఉదయ్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రామకృష్ణ అనే వ్యక్తి గతంలో ఆర్టీసి సెక్యూరిటి విభాగంలో పనిచేస్తు ఉద్యోగం తొలగింపబడినట్లు విచారణలో వెల్లడయిందని సిఐ తెలిపారు. రియల్ ఏస్టేట్ వ్యాపారం చేస్తు పోలీస్ డిపార్టుమెంట్ పేరుచెప్పి దందా నడుపుతున్న రామ కృష్ణ అతనికి సహకరిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాధితయువకుడి కు టుంబ సభ్యులు, పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు రామ కృష్ణను అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసినట్లు సిఐ రాజారెడ్డి తెలిపారు.

# శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



**బేతంచెర్ల,మే23,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం నందు వైశాఖ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని స్వామివారి కళ్యాణాన్ని వేదపండితులు జ్వాలా చక్రవర్తి, కళ్యాణ చక్రవర్తి, ప్రధాన అర్చకులు మద్దిలేటిస్వామి, ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచే స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపం నందు స్వామిఅమ్మవార్ల కళ్యాణం లోకకళ్యాణార్థం నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామిఅమ్మవార్లను భకు ్తలు దర్శించుకున్నారు. సాయంకాలం మంగళవాయిద్యాల మధ్య స్వామివారి పల్లకిసేవ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ రామచంద్రుడు, ధర్మకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే ప్రభుత్వాన్ని గెలిపిస్తాయి



**మంత్రాలయం,మే 23,ప్రభాతవార్త:** రాబోయే జూన్ 4వ తారీఖున వెలువడే సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో వైసిపి పార్టీ తప్పకుండా గెలుస్తుందని,సంక్షేమ పథకాలే వైసిపి ప్రభుత్వాన్ని గెలిపిస్తాయని మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటమి భయంతోనే వైసిపి నాయకులపై టిడిపి నాయకులు దాడులకు పాల్పడుతున్నారన్నారు.వైసిపి కార్యకర్తలు సమన్వయం పాటించాలన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.ఎన్నికల సమయంలో బిజీబిజజీగా గడపిన తాము ప్రస్తుతం ఇంటిలో సేదదీరుతున్నామన్నారు.కాబట్టి కార్యకర్తలు,నాయకులెవరూ అవేశాలకు వెళ్ళవద్దన్నారు.వీరివెంట వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి తదితరులు ఉన్నారు.

# అదనపు దర్శనపు క్యూలైన్ల ఏర్పాటు చేయాలి



**శ్రీశైలంప్రాజెక్టు,మే23,ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్న భక్తుల సౌకర్యవంతంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా అదనపు దర్శనం క్యూలైన్లను వెంటనే ఏర్పాటు చేయాలని దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు.ఈక్రమంలోనే ఈఓ క్యూలైన్ల ప్రాంతంలో అధికారులతో కలసి కలియతిరిగారు.ప్రస్తుతం ఉచిత క్యూలైన్ ప్రక్కగా గల ఖాళీ స్థలంలో(గతంలో క్యాంటిన్ భవనం ఉన్నప్రదేశం)ఈ క్యూలైన్లను ఏర్పాటు చేయాలని చెప్పారు.ఈ క్యూలైన్లను ప్రస్తుత సర్వదర్శన కూప్యలైన్లను అనుసందానంగా ఉండలన్నారు.అదే విధంగా క్యూలైన్లలో భక్తులకు మంచినీరు,అల్పాహారం మొదలైనవాటిని నిరంతరం అందిస్తుండలన్నారు.అదే విధంగా పరిపాలనాంశాలలో భాగంగా ఈఓ పలు రద్దీ ప్రదేశాలను కలియతిరిగారు.క్షేత్రంలో వాహనాల రద్ది క్రమబద్ధికరణకు ఎప్పటికప్పుడు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఈఓ దేవస్థానం భద్రత మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఆయా రోజులలో ముందస్తు ప్రణాళికలతో వాహనాల క్రమబద్ధికరణకు చర్యలు చేపట్టాలన్నారు.ఆయా చోట్ల రహదారుల విస్తరణకు సంబందించిన ప్రణాళికలను వెంటనే పూర్తి చేయాలన్నారు.ఈ పరిశీలనలో ఈఈ వి.రామకృష్ణ,ప్రజాసంబందాల అదికారి టి.శ్రీనివాసరావు,శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్,భద్రత విభాగం పర్యవేక్షకులు కె.అయ్యన్న,విరాళాల సేకరణ మరియు దర్శనం క్యూలైన్ల పర్యవేక్షకులు టి.హిమబిందు.ఇంచార్జ్ డిఈఈ పి.చంద్రశేఖరశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ చెన్నకేశవస్వామి రథోత్సవం



**బేతంచెర్ల,మే23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో వెలసిన శ్రీదేవిభూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి రథోత్సవం గురువారం వైభవంగా జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వైశాఖ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని వేకువజామునే స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు దినకర్ శర్మ, పవనయ్య, గ్రామపెద్దల ఆధ్వర్యంలో స్వామిఅమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణ తంతును చూసి భక్తులు తన్మయులయ్యారు. సాయంకాలం ప్రత్యేకంగా అలంకరించిన రథం పై శ్రీదేవిభూదేమి సమేత శ్రీ చెన్నకేశవస్వామి గ్రామ పురవీధుల గుండా మంగళవాయిద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తుల గోవిందనామ స్మరణల మధ్య మహిళలు రథాన్ని లాగడం జరిగింది. భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకుని తన్మయులయ్యారు.



# ప్రభుత్వ అతిథి గృహంలో ఆధునీకరించిన గదులు ప్రారంభం



**కర్నూలు, మే 23, ప్రభాతవార్త :** గురువారం స్థానిక రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో ఆధునీకరించిన గదులను జిల్లా కలెక్టర్ డా.జి. సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో రహదారుల మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో 5 గదులు మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒక గదిని ఆధునీకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ, డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్ బాబు, ఈఈ(ఎలక్ట్రికల్) ఝాన్సీ రాణి, డిఈఈ రవిచంద్ర, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి ; సీఐ



**ఆదోనిలీగల్, మే23, ప్రభాతవార్త;** పట్టణంలోని వివిధ రకాల వాహనాలు నడిపే వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ సీఐ మంజునాథ్ పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. వివిధ రకాల వాహనాలు నడిపే వాహనదారులు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్సు, రికార్డులను కలిగి ఉండాలన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలు, ఆర్ట్స్ కళాశాల, చిన్మయ మిషన్ సర్కిల్, జిమ్ము, పంజారాపోల్ ప్రాంతాలతో పాటు ఆయా ప్రాంతాల్లో కూడా జిగ్‌జాగ్ బారికేడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదాలను అరికట్టే దిశలోనే శాఖపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రద్దీ ప్రాంతాల్లో తమ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. బైపాస్ రద్దు మరమ్మతులు పూర్తి అయితే తప్పా పట్టణ ట్రాఫిక్‌ను అరికట్టలేమన్నారు. ప్రస్తుతం గతంలో డ్రైవింగ్ లైసెన్సులు కావాలంటే కనీస అర్హత పదో తరగతి ఉండేదని, ప్రస్తుతం ప్రభుత్వ నిబంధనల మేరకు డ్రైవింగ్ లైసెన్సులకు ఎలాంటి అర్హతలు లేవన్నారు. ఈ విషయాన్ని వాహనదారులు గుర్తించాలన్నారు. లైసెన్సులతో పాటు వాహన రికార్డులు ఉన్నట్లయితే ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. ఆటోల్లో ఓవర్‌లోడ్‌తో ప్రయాణికులను చేరవేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. పట్టణంలోని రోడ్లు ఇరుకైనందున రోడ్డు పార్కింగ్‌లో కూడా ప్రతిఒక్కరూ ఆలోచించి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిఒక్కరూ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లయితే పట్టణ ట్రాఫిక్ నియంత్రణకు తోడ్పడిన వారవుతారన్నారు.